Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 146
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 28, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బోథ్‌లో ముక్కోణపు పోటీ



3లో..

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముసుగుతాం

- అసైన్డ్ భూములపై అసత్య ప్రచారాలు
- భూములు గుంజుకుంటామంటూ దుష్ప్రచారం
- అధికారంలోకి రాగానే వాటికి పట్టాలు ఇస్తాం
- దుబ్బాకతో నాది ప్రత్యేక అనుబంధం
- కత్తుల సంస్కృతి ఎప్పుడైనా చూసామా
- దుబ్బాక ప్రచారంలో సిఎం కెసిఆర్

దుబ్బాక,నవంబర్26 : అసైన్డ్ భూములు గుంజుకుంటామని బీజేపోడు ప్రచారం చేస్తున్నాడని.. బీఆర్ఎస్ గవర్నమెంట్ ఎవరివైనా భూములు గుంజుకున్నదా? రైతులకు మేలు చేయడం తప్పా గుంజు కుంటదా? అంటూ ముఖ్యమంత్రి కుల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. అసైన్డ్ భూముల రైతుల సోదరులకు పట్టాలని ఇవ్వాలని నిర్ణయించామని యావత్ తెలంగాణకు దుబ్బాక గడ్డ నుంచి తెలియజేస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం దుబ్బాకలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభాకర్‌రెడ్డి పదేళ్ల నుంచి ఎంపీగా ఉన్నడు. చీమకు, దోమకు అన్యాయం చేసిన వ్యక్తి కాదు. పదేళ్లు ఎంపీగా పని చేస్తే ఎన్నడూ గర్వం చూపెట్టలేదు. ఏ ఒక్కరోజు గర్వపడలేదు. దర్పం చూపట్టలేదు. ప్రజల్లో కలిసిపోయి అయినంత వరకు మంచిచేసిండు తప్పా చీమకు అపకారం చేసిన వ్యక్తి కాదు. దుబ్బాక నేను హైస్కూల్‌లో చదువుకున్నప్పటికీ నుంచి ఇదే ప్రాంతంలో ఉన్నా. ఎప్పుడన్నా కత్తిపోట్లు చూసినమా? ఆ సంస్కారం ఉందా? కత్తులు పట్టుకొని రావాలంటే.. మనకు దొరుకయా కత్తులు. వాడికన్నా పొడువు కత్తులు తేగలుగుతాం కదా..? కానీ, పద్ధతి కాదని.. మర్యాద పాటించాం. ఎంత కోపం వచ్చినా అణచివేసుకున్నాం. హరీశ్‌రావు గిట్ల ఉరికి ఆయనను హాస్పిటల్‌లో అడ్మిన్ చేశారు. కడుపులో బ్లీడింగ్ అయితే చెడు రక్తం తీసేసి.. ఆయన పేగును 15ఇంచులు డాక్టర్లు కట్ చేశారు. నేను కూడా పర్యటన ముగించుకొని ఉరికి పరామర్శించాను. భగవంతుడి దయతో ఆయన బయపడ్డాడు. మన అందరి అదృష్టం, భగవంతుడి దయ.. ప్రభాకర్ అదృష్టం అన్నారు. అప్పుడు రామలింగారెడ్డి చనిపోతే ఉప ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో నేను ప్రచారానికి రాలేదు. నేను వస్తే ఒడిసేపోవు కథా. ఆ ఎన్నికల్లో ప్రచారానికి రాకపోతే ఏం జరిగింది ఇక్కడ ? ఆయన వాగ్దానాలంటే చెప్పరాదు. తిన్నోనికే ఇస్తరాకు.. నాగళ్లు.. ఎడ్లు.. గీసినోడికే గుండు.. నోటికి వచ్చిన వాగ్దానం చేసిండు. ఒక్క ఏకాన పని జరిగిందా ? ఇటువంటి మోసకారులు



గెలిచారు. నేను ఇంకొక మాట చెబుతున్నా. బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇవాళ 157 మెడికల్ కాలేజీ పెట్టింది. ఒక్కటంటే ఒక్కటి తెలంగాణకు ఇవ్వలేదు. వంద మిగతా 3లో..

# నిరుద్యోగులకు అండగా నిలబడతాం



- జాబ్ క్యాలెండర్‌తో వారిని ఆదుకుంటాం
- మోసపోయిన తెలంగాణ నిరుద్యోగులు పిడికిలి బిగించాలి
- పాలమూరు ప్రచారంలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు
- స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇస్తామని హామీ
- నేతలకు బహిరంగ లేఖ రాసిన రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్,నవంబర్26 :** నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణలో మోసపోయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జాబ్ గ్యారెంటీతో వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. ఆదివారం నాడు మహబూబ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ...పాలమూరులో యెన్నెం శ్రీనివాస్‌రెడ్డికి 25వేల ఓట్ల మెజారిటీ రావాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తలు జోలికొస్తే చూస్తూ ఊరుకోం. పాలమూరులో కాంగ్రెస్ పార్టీకి 14 కు 14 స్థానాల్లో గెలిపించండి. తెలంగాణ రాష్ట్రంలో 100 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నాది. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నాడు.. పదివేల ఎకరాలు ఆక్రమించుకున్నాడు. అవన్నీ ఎలా రాబట్టాలో తెలుసన్నారు. మిగతా 4లో..

# తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష



- నవంబర్ 29న దీక్షాదివస్ నిర్వహిస్తాం
- ఎక్కడిక్కడ పాల్గొనాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,నవంబర్26 : తెలంగాణ జాతిని ఏకీకృతం చేసిన రోజు నవంబర్ 29 అని మంత్రి కేటీఆర్ అన్నారు. 14 ఏండ్లుగా నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకుంటు న్నామని చెప్పారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహిస్తామన్నారు. దీక్షా దివస్‌లో తెలంగాణ ప్రజలంతా ఎక్కడిక క్కడ పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణు లు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వం దలాది తెలంగాణ బిడ్డల బలిదానాలకు కారణ మైన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సమున్నతమైన ఉద్యమ మిగతా 3లో..

# అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

- పదేళ్ల తెలంగాణ పాలన మొత్తం అవినీతిమయం
- కెసిఆర్ కుటుంబ పాలనతో నెరవేరని ఆకాంక్షలు
- బిజెపితోనే సౌభాగ్య తెలంగాణ సాధ్యం
- ఓటమి భయంతో కెసిఆర్ రెండుచోట్లా పోటీ
- హుజూరాబాద్, దుబ్బాకలు ట్రైలర్లు మాత్రమే
- తూప్రాన్, నిర్మల్ ప్రచార సభల్లో ప్రధాని మోడీ

**హైదరాబాద్,నవంబర్26 :** ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రధాని మోదీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలనే నడుస్తోందని, రాష్ట్రంలో రూ.కోట్లల్లో ఇరిగేషన్ స్కాం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబం గురించి మాత్రమే ఆలోచి స్తారని, ప్రజల భవిష్యత్ గురించి చింత లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం తూప్రాన్, నిర్మల్ లోని సకల జనుల సంకల్పం పేరుతో నిర్వహించిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. నిర్మల్ లో బొమ్మల పరిశ్రమను బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అంటే పేదలకు గ్యారెంటీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీతోనే సాధ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పునరుద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి' ద్వారా భూ మాఫియాకు పాల్పడిందని ప్రధాని ఆరోపించారు. సర్కార్ స్టీరింగ్ ను కేసీఆర్ వేరే పార్టీ చేతుల్లో పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుటుంబ



పాలన సాగుతోందన్న ఆయన, ప్రజలను కలవని, ఫామ్ హౌజ్ కు మాత్రమే పరిమితమయ్యే సీఎం మనకు అవసరమా.? అని ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ పేదల వ్యతిరేక ప్రభుత్వమని, ఇక్కడి ప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రపంచం మొత్తం మేక్ ఇన్ ఇండియా గురించి మాట్లాడుతోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఆ విషయమే ప్రస్తావించవని ధ్వజమెత్తారు. మతం పేరిట ఐటీ పార్కులు చేపడతామని కాంగ్రెస్ చెబుతోందని, మిగతా 2లో..

# రైతుబంధుకు బ్రేక్

- ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకుంటూ ఉత్తర్వులు
- నిబంధనలు ఉల్లంఘించడం వల్లనే అని వెల్లడి
- ఇసి ఆదేశాలతో నిలిచిపోయిన రైతుబంధు జమ



**హైదరాబాద్,నవంబరు 27 :** ఎన్నికల ముందు రైతుబంధు పంపిణీకి అనుమతి దక్కడంతో సద్వినియోగం చేసుకోవచ్చని భావించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఊహించని షాక్ తగిలింది. రైతుబంధు పంపిణీని నిలిపివేస్తూ ఇసి ఉత్తర్వులు ఇచ్చింది. నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నగదు పంపిణీ అనుమతిని ఎన్నికల సంఘం రద్దు చేసింది. దీంతో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలింది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏదో ప్రయోజనం ఆశించి చివరి వరకూ రైతుబంధును పంపిణీ చేయకుండా వేచిచూసింది. ఈలోగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఈసీ వెనక్కి తీసుకుంది. ఈ నెల 24 నుంచి రైతుబంధు

## ప్రజానాడి



# పదేళ్ల తెలంగాణ పాలనలో అభివృద్ధి శూన్యం

- అవినీతిలో కూరుకుపోయినా చర్యలు తీసుకోని కేంద్రం
- తనపై 24 కేసులు పెట్టి ఇల్లు కూడా లాగేసుకున్నారు
- కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్న విషయం మారిచారా
- బిజెపి,బిఆర్ఎస్, ఎంఐఎంల కుమ్మక్కు రాజకీయాలు
- అధికారంలోకి రాగేనే కెసిఆర్ అవినీతిని కక్కిస్తాం
- ఆందోల్, కామారెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్

**కామారెడ్డి/ఆందోల్,నవంబర్26 :** తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో



అవినీతి తప్ప అభివృద్ధి పూన్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కెసిఆర్ తెలంగాణను దోచుకోవడంలోనే ముందున్నారని మండి పడ్డారు. ఆదివారం రాహుల్ కామారెడ్డి, ఆందోల్లో పర్యటించి ప్రచారం నిర్వహిం చారు. తెలంగాణలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని, అలాగే అవినీతిపై సమాధానం ఇవ్వాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అందోల్ లో నిర్వహించిన సభలో ప్రశ్నించారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ పేరుతో పేదల భూములు ఆక్రమించుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు క్యూలో

# మీఇంటి ఆడబిడ్డగా బోగ శ్రావణిని ఆశీర్వదించండి

**- బీజేపీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డా**

**జగిత్యాల నవంబర్ 27(ప్రజా మంటలు):** బిసి ముఖ్యమంత్రి పదవిని బిసిలకే కట్టబెడతామని, బిసి బిడ్డగా, అందరి ఆడబిడ్డగా బోగ శ్రావణిని అసెంబ్లీకి పంపించాని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపు నడ్డా జగిత్యాలఓటర్లను కోరారు. మహిళలు, యువత సంక్షేమం కోసం బిజెపి పాటుపడుతుందనీ,మోడీ నాయకత్వంలో తెలంగాణా అభివృద్ధి కోసం చేస్తున్న ఈ యుద్ధంలో బిజెపికి మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రెండూ కూడా నాణానికి ఉన్న బొమ్మలని, అవినీతిలో ఇద్దరూ దొందూ దొందేనని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆరోపించారు. జగిత్యాల బిజెపి అభ్యర్థిని డాక్టర్ బోగ శ్రావణి ఎన్నికల ప్రచారం సందర్భంగా జరిగిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు.ఈ రోడ్ షోలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల అభ్యర్థిని డాక్టర్ శ్రావణి తో పాటు నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల అభ్యర్థి



మిగతా 4లో..

prajamantalau daily pages (28-11)f_times of varha main (13-2).qxd 11/28/2023 5:03 AM Page 3



# అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పట్టం కట్టండి

**ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్**

**రాపెల్లే, శ్రీరాముల పల్లెలో మహిళలకు అభివాదం చేస్తున్న ఈశ్వర్**

**పల్లె పల్లెలో కొప్పులకు ఘన స్వాగతం పలికిన ప్రజలు**



**గొల్లపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తీరును చూసి సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాలను చూసి జరుగుతున్న ఎన్నికల్లో ప్రజల విజ్ఞతతో ఆలోచించి పట్టం కట్టాలని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు. సోమవారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి, రాపెల్లి, శ్రీరాములపల్లె, బీబీ రాజుపల్లే, నందిపల్లె, ఇస్రాజ్ రాజ్ పల్లి, గ్రామాల్లో మంత్రి ప్రజా ఆశీర్వాద యాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంత్రికి స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు బతుకమ్మలతో, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో మంత్రికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆయా గ్రామాల్లో మంత్రి పార్టీ శ్రేణులతో కలిసి గడపగడప తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి ప్రజల సమస్యలను వింటు ముందుకు కదలారు. గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.... 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశానికి రాష్ట్రానికి చేసింది ఏమి లేదని ఇప్పుడు వచ్చి ఏదో చేస్తామని చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికార దాహంతో తల్ల డిల్లుతున్నాయని వారికి అధికారం అప్పచెపితే అందిన కాడికి దోచుకుంటారే తప్ప అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోరని ఆరోపించారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజా సంక్షేమ పథకాలను అందించుకొని లబ్ధి పొందుతున్నారని రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ వాళ్లకు ఓటు వేస్తే మూడు గంటల విద్యుత్ ఉంటుందని ధరణి పోర్టల్ నురద్దు చేస్తారని అదే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేస్తే ఇప్పటి మాదిరి 24 గంటల విద్యుత్ సరఫరాతో పాటు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నిరంతరయంగా కొనసాగుతాయన్నారు. ఈ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఫోరం జిల్లా చైర్మన్ డా. రాజసుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య, ఎంఎమ్ సి చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి , సర్పంచ్ల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు రమేష్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బాబు, మండల కోఆర్డినేటర్ గంగాధర్, యుత్ అధ్యక్షుడు రవీందర్, ఆయా గ్రామాల సర్పంచ్లు నల్ల శ్యామ్, పెంచాల వసంత తిరుపతి, ఉప సర్పంచ్ లు సత్యం రావు, ఎంపీటీసీలు గోలి లక్ష్మీ గంగా రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గంగాహారతి



**మహాదేవపూర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** మండలంలోని కాళేశ్వరంలో కార్తీక మాసం సందర్భంగా పంచరత్నాలలో భాగంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గంగా హారతి కన్నుల పండుగగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో కోలాటం నృత్య ప్రదర్శన మధ్య దేవస్థానం నుండి బయలుదేరి త్రివేణి సంగమం వద్దకు వెళ్లి నది హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులతో పంచ హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కాళేశ్వరం గ్రామస్తులు భక్తులు సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలి

**సీనియర్ సిటిజన్స్ విజ్ఞప్తి**

**కాగజ్ నగర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** ఈ నెల 30 తారీకు న జరిగే అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ బూతుల వద్ద సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు ఈ నెల 21 న చీఫ్ ఎలక్షన్స్ ఆఫీసర్ కు లేఖను సమర్పించారు. ఈ మేరకు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ లేఖను వ్రాశారు. వయోధికులు ఎక్కువ సేపు లైన్లో నిలబడలేరనీ,వారికి ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని, ఇతర ఓటరు మహాశయులు కూడా మీ తల్లి తండ్రులుగా బావించి సహకరించాలని కోరారు. సంఘ నాయకులు పూర్ణచందర్ రావు, కలికోట రమణయ్య యెల్లా గౌడ్, వాహబ్, దేవయ్య, ముద్దసాని పాపయ్య, జగదీశ్వర్, తూడూరి ప్రకాష్, ప్రేమ్ సేటు తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ టీములు ఎన్నికల నిబంధనల మేరకు పనిచేస్తున్నాయి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**



**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ నోడల్ టీమ్ లు ఎన్నికల నియమావళి మేరకు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో జిల్లా కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ , మీడియా సెంటర్, లతో పాటు ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు సువిధ పలు పార్టీల వారు వివిధ అనుమతుల కొరకు 1069 దరఖాస్తులు రాగా, 952 అనుమతులు ఇవ్వడం జరిగిందని, పలు కారణాల వలన 22 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారు. సి విజిల్ యాప్ కు 521 ఫిర్యాదులు రాగా 474 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, 47 డ్రాప్ చేయడం జరిగిందనీ తెలిపారు. 1800 425 7620 కాల్ సెంటర్ కు 25 ఫిర్యాదులు అందగా ఆయా వాటిని పరిష్కరించామని తెలిపారు. 1950 హెల్ప్ లైన్ కు 1784 ఫిర్యాదులు అందాయని, ఇందులో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, ఎపిక్ కార్డులు, ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేరు ఉంది లేనిది తెలుసుకోవడం, మార్పులు, చేర్పులు, తదితర సమస్యలపై ఈ కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా ఇప్పటి వరకు 182 కేసులు నమోదుచేసి రూ. 1,95,49,010/- సీజ్ చేసి వాటిని పరీక్షించి, 180 కేసులు పరిష్కరించి రూ. 1,93,63,940/- లు తిరిగి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయా నోడల్ అధికారులు, సిబ్బంది నిరంతరం విధుల్లో ఉండి ప్రజలకు సత్వర సేవలు అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు.

## ఆడపడుచులకు రూ. లక్ష నగదుతో పాటు తులం బంగారం

**ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్**





**గొల్లపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాల్లో ఒకటైన కొత్తగా వివాహం చేసుకున్న ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. లక్ష నగదు తో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అట్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు అన్నారు. సోమవారం గొల్లపెల్లి మండలం, చందోలి ,అబ్బాపూర్ ,దట్నూర్ గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వచ్చిన లక్ష్మణ్ కుమార్ స్థానిక నాయకులు కార్యకర్తలు, డప్పు చప్పుళ్ళు మహిళలు, బతుకమ్మలతోపాటు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. లక్ష్మణ్ కుమార్ కు మహిళలు వీర తలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుపేదలు దళితుల అభ్యున్నతిని పూర్తిగా విస్మరించాయని, రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వరి పంటను సాగు చేసుకుంటే వరి అమ్మబోతే బస్తాకు ఐదు కిలోలు కోత పెట్టి రైతులను నిలువుగా ముంచుతున్నరని,వీటిని అడ్డుకునేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏనాడు ప్రయత్నించిన పాపాన పోలేదన్నారు నిధులు నీళ్లు నియామకాలు కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్ లు లేక లేక నిరుద్యోగులు అన్నాడుతున్నారని ఆరోపించారు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా ప్రభుత్వ చీఫ్ విప్ గా ధర్మపురి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏం లేదని మరోసారి ఓటు వేస్తే చేసేది ఏముండదన్నారు ప్రాజెక్టులు కట్టిన కాంగ్రెస్ దేనని, ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ దేనని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరోగ్యానికి పథకాలను ప్రమాణ స్వీకారం చేసిన 15 రోజుల్లో అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. తమ నియోజకవర్గంలో 2009 సంవత్సరం నుంచి పనిచేస్తున్నానని ,అప్పటినుంచి ఇలాంటి పదవులు లేకుండా ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నారన్నారు . ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతు గుర్తుకు ఓటు వేసి తనకు ఒకసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని తను ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా కాంగ్రెస్ లక్ష్మణ్ కుమార్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నీశాంతరెడ్డి, సర్పంచులు గంగాధర సత్యనారాయణ, పద్మ వెంకటేశం, రాజ్యాల లక్ష్మీ ఎంపీటీసీ లంబ దనవ్వ లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్లు కిషోర్, రంగు శ్రీనివాస్ గౌడ్, పల్లెర్ల వీరేశం, గురజాల బుచ్చిరెడ్డి, జక్కుల వినోద్, నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్, కౌశిక్ రాయ్**



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 27 (ప్రజామంటలు):** జిల్లాలో సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ, పోలిసు, వ్యయ పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్, కౌశిక్ రాయ్ లు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల భద్రత, ఎలక్షన్ నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని, పోలీసు బృందాలు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మావోయిస్టు ప్రభావిత, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచాలని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పటిష్ట బందో బస్తు మధ్య తరలించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు భద్రత కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయా లన్నారు, అనంతరం ఎస్పీ కిరణ్ భద్రతా ప్లానింగ్, బందోబస్తు, పకడ్బందీ పోలింగ్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్ట్ ఎఫెక్టేడ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని, జిల్లా పోలీసులతో పాటు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఉమా చారి, భూపాలపల్లి, చిట్యాల, కాటారం, మహాదేవ్ పూర్ సీఐలు, రామ్ నర్సింహారెడ్డి, వేణు చందర్, రంజిత్ రావు, కిరణ్, ఎస్బీ, ఇన్స్పెక్టర్ సూర్య ప్రకాశ్, ఎలక్షన్ సెల్ ఇంఛార్జ్ పులి వెంకట్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

## పూలు కోసే ప్రయత్నంలో ప్రమాదవశత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**సైదాపూర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల్ బొమ్మల గ్రామంలో ఈరోజు ప్రమాదవశాత్తు యువకుడు బావిలో పడి మరణించాడు, సైదాపూర్ మండల్ ఎస్సై జన్ను ఆరోగ్యం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా, పూల కోసం, పాల కోసం వ్యవసాయ బావి కాడికి వెళ్లి పూరెళ్ళ నాగరాజు (28) అనే యువకుడు బావిలో పడి శవమై తేలాడు.పోలీసులు గ్రామస్తుల వివరాలు ప్రకారం. మండలం లోని బోమ్మకల్ గ్రామవాసి పూరెళ్ల నాగరాజు ఇంట్లో నోములు ఉన్నందున 25న ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి పాలు, పూల తీసుకు రావడానికి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామంలో కలియ తిరిగినా ఆచూకీ లభించలేదని, 27న సోమవారం ఉదయం కౌలు దారు బావి కాడికి వెళ్లి కరెంట్ పెట్టే సమయంలో బావిలో శవం తేలి ఉండడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బావి వద్దకు వెళ్లి చూడగా మృత దేహం నాగరాజు దేనని దృవికరించుకుని, పోలీసులకు మృతుడి బాబాయ్ పూరెల్ల శ్రీనివాస్ పోలీసులకు పిర్యాదు చేయగా, ఎస్ ఐ జాన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వొడితల ప్రణవ్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు



**జమ్మికుంట నవంబర్ 27 (ప్రజామంటలు):** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవాలని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబ శివరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అభ్యర్థి గెలవాలని కలిసికట్టుగా అందరం కృషి చేస్తామని అలాగే ప్రజలంతా ప్రణవ్ కి ఓటు వేసి గెలిపించాలని మడిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుచెన్నవేణి రమేష్, మాజీ ఉపసర్పంచ్ నేరెళ్ల సదానందం, ఎగ్గేటి సదానందం, మ్యాకమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష దీపాల వెలుగులు....

**సాయిబాబా ఆలయానికి కార్తీక శోభ**

**సికింద్రాబాద్ నవంబర్ 27 (ప్రజామంటలు):** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మారావునగర్ లోని శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, బాబాను దర్శించుకొని పూజలు చేశారు. తులసి ధాత్రి కళ్యాణం వంటి అనేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో లక్ష దీపాలను వెలిగించారు. దాంతో ఆలయ పరిసరాలు దీపాల వెలుగు జిలుగులతో శోభయమానంగా కనిపించాయి. కార్యక్రమంలో నిర్వాహకులు సుజాతమ్మ, డాక్టర్ శశికుమార్, శ్రీకీర్తిమా, జీవితేష్ రెడ్డి, గావిష్ రెడ్డి, సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదల పక్షపాతి మన సీఎం కేసీఆర్

**దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమం మన దగ్గరే..**

**సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని**



**సనత్ నగర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** వివిధ ప్రభుత్వ పథకాల క్రింద నిర్మించిన పేద ప్రజల ఇండ్ల రుణాలను మాఫీ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతిగా నిలిచారని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని ఉప్పలమ్మ టెంపుల్, సీసీ నగర్ ఫేస్ 3 లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మహిళలు మంత్రికి మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణం కోసం నామమాత్రపు ఆర్థిక సహాయం అందజేయగా, లబ్ధిదారులు బ్యాంకుల నుండి రుణాలు పొంది ఇండ్లను నిర్మించుకున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాలను మాఫీ చేయడమే కాకుండా సొంత ఇల్లు లేని పేదల కోసం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని చెప్పారు. అంతే కాకుండా 50 ఏండ్ల లో జరగని అభివృద్ధి ని తొమ్మిదిన్నర ఏండ్ల లో చేశామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని చెప్పారు. ఢిల్లీ నుండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నాయకులు ఇచ్చే హామీలతో ప్రజలకు ఏం మేలు జరగదు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రూ.400 కు గ్యాస్ సిలెండర్, రూ.15 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని వివరించారు. నిత్యం మీ మధ్యలో ఉంటూ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు సుంకపాక వినయ్, ఫహీమ్, అబ్బాస్, ప్రేమ్ కుమార్, రజాక్, రాజేందర్, కే.ఎం కృష్ణ, జ్ఞాని పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధిని కళ్ళద్దాలు పెట్టుకుని చూడు

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల పాత్రికేయులకు జిల్లా కేంద్రంలో ఇళ్ళ స్థలాలు ఇస్తాను**



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గాన్ని అన్నీ విధాల అభివృద్ధి చేస్తే బి ఆర్ ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాత్రం ఏం అభివృద్ధి చేయలేదని మాట్లాడడం సరికాదని కాంగ్రెసు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. నేను చేసిన అభివృద్ధి కనబడాలంటే స్వతహాగా కండ్ల డాక్టర్ అయిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కళ్ళాద్దాలు పెట్టుకుంటే జీవన్ రెడ్డ్ చేసిన అభివృద్ధి కనపడుతుందని ఎద్దేవా చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో జెఎన్టియూ కళాశాల, బస్సు డిపో, మహిళ డిగ్రీ కళాశాల, టౌన్ హాల్, నూకపెల్లిలో 100 గజాల స్థలం ఇచ్చి4 వేల మందికి నిరుపేదలైన్ ఇళ్ళు లేనివారికి ఇచ్చానని, మళ్ళీ కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఇల్లు లేని వారందరికీ మరో 200 ఎకరాలు కొనుగోలు చేసి ఇళ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని జీవన్ రెడ్డి చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు, పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు చేసే కార్యక్రమాలు ను ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులకు ఆశపెట్టి ఇళ్ల స్థలాలు ఇస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మోసం చేశాడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జగిత్యాల లోని పాత్రికేయులందరికి ఇళ్ళ స్థలాలు ఇస్తానని తెలిపారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని జమ్మిగద్దె, తహశీల్ చౌరాస్తా, టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్, అంగడి బజార్ వరకు జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించగా అనూహ్య స్పందన లభించింది. ప్రచారంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, గిరి నాగభూషణం, బాండ శంకర్, దుర్గయ్య, నక్క జీవన్, నేహల్, మన్సూర్, రాజేందర్, రమేష్ రావు, చిట్ల అంజన్న, సురేందర్, కమాటల శ్రీనివాస్, రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఓటు మువ్మాటికీ వజ్రాయుధమే !

భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నా..పటిష్టం కావాలన్నీ ప్రజలు తప్పనిసరిగా ఓటు వేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే అవినీతిని ప్రోత్సభించరాదు. మనం అవినీతికి పాల్పడి, డబ్బులకు లొంగితే మన నాయకులు అంతకు వందరెట్లు అవినీతికి పాల్పడుతారని గుర్తించాలి. అవినీతి రహితం అన్నది మన నుంచే మొదుల కావాలి. డబ్బులు తీసుకుని, మందు పుచ్చుకుని, కానుకలు స్వీకరించడం ద్వారా ఓటేసే స్థితికి దూరంగా ఉండాలి. రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా ప్రజలే కట్టడి చేయాలి. ఇకపోతే మన ఓటు వల్నే ప్రభుత్వాలు ఏర్పడుతాయని గుర్తించాలి. పథకాల పేరుతో బురిడీలు కొట్టించే వారికి బుద్ధి చెప్పాలి. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే వారికి మాత్రమే పగ్గాలు అందించాలి. అందుకు మనమంతా చైతన్యం కావాలి. కొద్దో గొప్పో డబ్బుకు ఆశపడితే ఐదేళ్ల పాటు మనపై స్వారీ చేస్తారు. పంచిన డబ్బుకు వందింతలు సంపాదించుకునేందుకు అక్రమాలకు పాల్పడతారు. పాలకులను అవినీతికి దూరం చేయాలంటే ధనస్వామ్య రాజకీయా లను దూరం చేయాలి. స్వేచ్ఛగా ముందు ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అవినీతికి పాల్పడకుండా ఓటేయడం ద్వారా పెద్దలు ఆశించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి. తెలంగాణలో ఈ నెల30న జరుగుతున్న ఎన్నికల్లో ముఖ్యంగా యువత ఉత్సాహంగా పాల్గొనాలి. ఓటర్లు తమకు సెలవు ఉంది కదా అని ఓటింగ్‌లో పాల్గొనకపోవడం ఓ రకంగా దేశద్రోహంగా పరిగణించాలి. భారత రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన మేరకు భారత్‌లో ప్రజలదే సార్వభౌమాధికారం. అందుకే వజ్రాయుధం కంటే శక్తివంతమైన ఓటు అనే హక్కు కల్పించాం. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి. ప్రపంచ దేశాలతో పోలిస్తే గొప్ప రాజ్యాంగం మనది. అధికారానికి మూలం ప్రజలని చాటుతూ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సమగ్రతతో ఉండాలంటూ పేర్కొన్న రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నాం. అందుకే ప్రతి సంవత్సరం ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నాం. ఇంతటి సమున్నత రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలంటే సమర్థమైన, నిస్వార్థమైన పాలకులు రావాలి. అలాంటి వారిని ఎన్నికుని పగ్గాలు అప్పగించే బాధ్యత ప్రజలదే. తమ విలువైన ఓటును వేయడం ద్వారా సమర్థ పాలనకు అవకాశం కల్పించాలి. ఓటు ద్వారా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పాలించాలన్నదే మన రాజ్యాంగం లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఓటేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తే సరిపోదు.ఎక్కువ విద్యావంతులు, ఉద్యోగులున్నప్పటికీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఓటింగ్‌లో మాత్రం ఆసక్తి చూపడం లేదు. తక్కువ సంఖ్యలో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ ఎన్నికల్లో కనీసం 90 శాతానికి ఓటింగ్‌ను పెంచి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఓటు హక్కు ద్వారా మనం మీసం మెలేయాలే తప్ప అమ్ముడుపోయి బానిసలు కాకూడదు. నిర్ణయం మన చేతుల్లోనే ఉందన్న సత్యాన్ని విస్మరించరాదు. ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద, ధనిక అసమానతలు, మత ప్రాధాన్యం లేని సమాజం కోసం ప్రజలందరూ కృషిచేయాలి. ఇందుకోసం పోటీ పడుతున్న అభ్యర్థుల కులం, మతం కాకుండా వారి నిజాయతీని చూసి ఓటేయాలి. పౌరులందరూ స్వేచ్ఛగా జీవించాలని, సమానత్వంతో మెలగాలని, సోదరభావం పెంపొందించుకోవాలని, ఐక్యతతో కలిసి జీవించాలని రాజ్యాంగంలో పొందు పరిచారు. ఈ భావన అందరిలో ఏర్పడాలంటే.. మంచి నాయకత్వం అవసరం. విద్వేషాలు పెంచేవారిని దూరంగా ఉంచాలి. రాగద్వేషాలకు, పార్టీలకు అతీతంగా ఉండి ప్రజలందరినీ సమానంగా ఆదరించే నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో ఎన్నుకొని రాజ్యాంగం స్ఫూర్తిని చాటడం ద్వారా భారత పౌరులందరం ఒకటేనని చాటాలి. ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల్లో అందరూ సమానమనే భావనతో ప్రతి ఒక్కరికీ పోటీచేసే అవకాశం రాజ్యాంగం కల్పించింది. ఈ ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనడం సంతోషం. అదే ఉత్సాహంతో ఓటింగ్‌లో పాల్గొని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలి. కుల, మతాల మధ్య సామరస్యం పాటిస్తూ సమానత్వం తీసుకురావడం, స్త్రీ, పురుషుల మధ్య ఆర్థిక సమానత్వం సాధించడం, ప్రజలందరికీ ఓటు వేసే హక్కు, ఎన్నికల్లో పాల్గొనే హక్కు, గెలుపొందే హక్కు, ప్రభుత్వం ఏర్పాటు చేసే హక్కును రాజ్యాంగం కల్పించింది. ఓటింగ్‌లో పురుషుల కంటే స్త్రీలు ముందుంటున్నారు. ఓటింగ్‌లో ఇదే స్ఫూర్తిని మరింత పటిష్టంగా కొనసాగిం చాలి.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఓటరు కార్డు లేని వారు ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించవచ్చు. ఇందుకు పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా ప్రజలంతా తమ ఓటును వినియోగించుకునేందుకు ముందుకు రావాలి. ప్రజలే కార్యశూరులు కావాలి. ఓటు వేయడం అన్నది హక్కుగా, బాధ్యతగా స్వీకరించాలి. అవినీతి నేతలను ఓడించడం ద్వారా వారికి బుద్ధి చెప్పాలి. తెలంగాణ లో ఈసారి ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రజలు ముందుకు రావాలి.

# బాల సాహిత్యంలో ధృవ తార అవసరాల

**నవంబర్ 28...అవసరాల రామకృష్ణారావు వర్ధంతి**



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్ట కట్టినంత కాలం గుర్తుంచుకునే కథా కురు పితా మహుడు ఆయన. 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించిన రామ కృష్ణారావు కు బాల సాహిత్యంలో అజరామరంగా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.ఏడు పదుల ఏళ్ళ కిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్యలో చంద మామ 1947 జూలై - సంచికలో "పొట్టిపిచిక కథ" తో ప్రారంభించింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత.పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగిం పులు ఇలా ఉంటాయి. అనగా అనగా ఓ వూర్లో వక పొట్టి పిచిక వుండేది. అదేం చేసింది. ఊరల్లా తిరిగి ఉలవగింజ, చేనల్లా తిరిగి సెనగ్గింజ పెరడల్లా తిరిగి పెసరగింజ ఇల్లాంటివి ఎన్నోగ్గింజలు పోగు చేసుకొని కొట్టి కొట్టి కొండంత రొట్టి చేసుకుంది. చేసుకుని, చింత చెట్టుమీద కూర్చుని, ఆపిచిక ఆ రొట్టెను ఎగరేసుకుంటూ ఎగరేసు కుంటూ, తింటూ ఉంటే, చీమ తలకాయంత ముక్క చెట్టు తొర్రలో పడిపోయింది. అప్పుడు ఈగ ఏం చేసింది. వెంటనే వెళ్లి ఆవు చెవులో దూరి నానా అల్లరి చేసింది. ఆవు ఆ బాధ భరించలేక అతని తన్నింది. తాతకి కోపం వచ్చి అవ్వని కొట్టాడు. అవ్వకు ఒళ్లు మండి పిల్లి మీద వేడి పాలోపింది, పిల్లి కోపం కొద్దీ ఎలక వెంట పడింది. ఎలక భరించలేక బోయ చెప్పులు కొరికింది. బోయ కోపం తీర్చుకోడానికి లేళ్ల కాళ్లను విరగ కొట్టేడు. లేళ్లు కోపంతో రాజుగారి తోటను పాడుచేశాయి. రాజుకి బుద్ధివచ్చి, వడ్డంగిని శిక్షించేడు. వడ్రంగి చచ్చినట్టు చెట్టును నరికి, తొర్ర తవ్వి చీమ తలకాయంత రొట్టె ముక్కను చేతిలో పెట్టాడు. పిచికమళ్లీ ఎగవేసుకుంటూ ఆ రొట్టె ముక్కను కమ్మగా తిన్నది...ఒక చిన్న ప్రాణి, తాను కష్టపడి సంపాదించుకున్న చిన్న రొట్టె ముక్కను పోగొట్టుకుని, ఎవరి సాయం పొందక పోయినా, పట్టిన పట్టు విడువని చిన్ని జీవి నైజం,చివరకు అనుకున్నది సాధించిన వైనంకు సంబంధించిన కథ ఇది. 'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలేదని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం.వెయ్యి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగిన సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు. చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేథ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ' వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కిన కథా రచయితగా పేరు తెచ్చుకున్నారు.ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్ గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్ గా పనిచేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాష పై ఉన్న వ్యామోహంతోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాష లోనే చేశారు. ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నానని అంగీకరించారు. తను పాటించే నీతికి విరుద్ధమని తోచిన సందర్భాలలో, ప్రచురణకు పంపకుండా ఎన్నో రచనలను ఆయన అముద్రితంగా ఉంచు కున్నారు."మనం మనుష్యులం, సహజీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు?, అడుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్న జాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథావాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్థమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం, మేథమే ట్రిక్స్-1, మేథ మేట్రిక్స్-2, మేథమే ట్రిక్స్-3, అంగ్రేజీ మేడీజీ" తదితర రచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పురస్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు ( 1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పుర స్కారం (2000), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పురస్కారాలు ఆయనకు లభించాయి.చందమామకు తన చివరి కథలు పంపి, బాల సాహిత్యానికి తన అవసరం తీరిందనుకున్నారేమో, అవసరాల 2011, నవంబర్ 28 న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# నిరుద్యోగులకు అండగా నిలబడతాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ గెలుపు కావాలని అన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సౌమ్యుడు. గతంలో పాలమూరు అభివృద్ధికి కృషి చేశాడు. కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించండి పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే తెలంగాణ ఎన్నికల సందర్భంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మీకు జరిగిన అవమానాలు తనకు తెలుసునని చెప్పారు. ప్రభుత్వ పాలనకు స్థానిక ప్రజా ప్రతినిధులే పునాదులని, జెడ్పీటీసీగా చేసిన తనకు వారి బాధ్యతలు, కష్టాలు తెలుసని, రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రతినిధుల గౌరవం పెంచే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని లేఖలో పిలుపునిచ్చారు. 'జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాకు స్థానిక ప్రజా ప్రతినిధుల బాధ్యత తెలుసు. ఏ పాలనకైనా మీరే పునాదులు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మీ అవస్థలు, మీకు జరిగిన అవమానాలు నాకు తెలుసు. ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని కేసీఆర్ పురుగుల కంటే హీనంగా చూశారు. నిర్ణయాధికారం లేక, నిధులు రాక మీరు పడిన బాధలు గుర్తున్నాయి. సర్కారు నిధులు రాకున్నా భార్య మెడలో బంగారం అమ్మి అభివృద్ధి చేసిన వాళ్లు ఉన్నారు. ఊరి కోసం అప్పు చేసి వడ్డీలు కట్టలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరికొందరు ఉపాధి కూలీలుగా, వాచ్ మెన్లుగా చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్ఘటనలు ఎన్నో ఉన్నాయి.' అని రేవంత్ రెడ్డి లేఖలో వివరించారు. స్థానిక సంస్థలు, ప్రజా ప్రతినిధులకు పూర్వ వైభవం తెచ్చే బాధ్యత తనదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, పార్టీలు, అజెండాలు పక్కన పెట్టాలని అన్నారు. మీ ఆత్మ గౌరవం కాపాడుకోవడానికి ఇది ఓ గొప్ప అవకాశంగా అభివర్ణించారు. కాంగ్రెస్ గెలుపనకు కృషి చేయాలని, మీ ఫ్లలె రుణం తీర్చుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్ వరకూ, కౌన్సిలర్ నుంచి మున్సిపల్ ఛైర్మన్ వరకూ, కార్పొరేటర్ నుంచి మేయర్ల వరకూ అందరికీ లేఖలో విజ్ఞప్తి చేశారు. దేశంలోని అత్యున్నత ప్రభుత్వ సంస్థలు, రాజ్యాంగ వ్యవస్థలను ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ రాజకీయ క్రీడలో పావులుగా మార్చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీల చేత దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరఫున కొట్లాడే వారు ద్రోహులా అంటూ లేఖలో ప్రశ్నించారు.

# మీఇంటి ఆడబిడ్డగా బోగ శ్రావణిని ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)



ధర్మపురి అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ నుంచి తహసిల్ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షోలో అంగడి బజార్ చౌరస్తాలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటుగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి తనవంతు కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రెండూ అవినీతిమయ పార్టీలేనని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ అంటే, భ్రష్టాచారీ, రాక్షసత్వ సమితి అనీ, కాంగ్రెస్ అంటే కరప్షన్ అని విమర్శించారు.

# రైతుబంధును ఆపడం సరికాదు

**ఎన్నికల అధికారి వికాస్‌రాజుకు కెకె వినతి**

**హైదరాబాద్,నవంబర్27 :** రైతుబంధు అనుమతి ఉపసంహరణ నేపథ్యంలో సీఈఓ వికాస్ రాజాను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ కె.కేశవరావు మాట్లాడుతూ.. రైతుబంధుపై మంత్రులు మాట్లాడితే వాళ్లకు నోటీసులు ఇవ్వాలని.. దానిని ఎలా అపుతారని ప్రశ్నించారు. రైతుబంధు అనేది ఆన్ గోయింగ్ స్కీం అన్నారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఎలా అపుతారని ప్రశ్నించారు. రాజకీయనేతల్లో ఉన్న కోపతాపాలను రైతుల మీద రుద్దకూడదని కేశవరావు హితవు పలికారు. రైతుబంధును కాంగ్రెస్ వాళ్లు ఆపారని తాను అనడం లేదన్నారు. ఈసీఐతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కోర్టుకు వెళ్లేందుకు టైమ్ లేదని.. మేము రేపటి వరకూ విత్ డ్రా చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. లేదంటే రైతులు అర్థం చేసుకోవాలని.. రెండు మూడు రోజులు ఓపిక పట్టాలని కేశవరావు తెలిపారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# పూల దేవత సలహా



బడి ఆట స్థలంలో పిల్లలందరూ చక్కగా ఆడుకుంటున్నారు. ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. కానీ రమ్య బడి పూల తోట దగ్గర దిగులుగా కూర్చుని ఉంది. రమ్య దిగులుగా ఉండడం చూసి పూల తోటలోని పూలు కాస్త బాధపడ్డాయి. ఎందుకంటే రమ్య ప్రతిరోజు పూల మొక్కలకు నీరు పోస్తుంది. అవి చక్కగా పెరిగేందుకు బడి విరామ సమయంలో చుట్టూ ఉన్న కలుపు తీస్తుంది. అందుకే రమ్య దిగులు చూసి, పూల దేవత రమ్య ఎదురుగా ప్రత్యక్ష మయ్యింది. రమ్యతో"పిల్లలందరూ ఆడుకుంటున్నారు కదా! నీవు ఎందుకు దిగులుగా ఉన్నావు? ఎందుకు ఆడుకోవడం లేదు."అని అడిగింది. రమ్య పూల దేవత తో"ఏం చెప్పను. నేను నల్లగా ఉంటానని పిల్లలు ఎగతాళి చేస్తుంటారు. నన్ను ఆడుకోవడానికి పిలవరు. నన్ను ఎగతాళి చేస్తారని నేను కూడా వారితో ఆటలకు వెళ్ళను"అంది. అప్పుడు పూల దేవత"నీకు ఆడుకోవాలని ఉందా?"అని అడిగింది."అవును"అని రమ్య జవాబు ఇచ్చింది."నీవు పెంచిన పూల తోటలో పువ్వులతో ఆడుకో"అని పూల దేవత అన్నది."ఎలా ఆడుకోను?"అని రమా ప్రశ్నించింది." నిన్ను సీతాకోకచిలుకలా మారుస్తాను. ఆ పూలతో ఆడుకుంటున్న సీతాకోకచిలుకలను చూడు! నీవు కూడా బడి ఆట సమయం అంతా సీతాకోకచిలుకలతో కలిసి పూలతో ఆడుకోవచ్చు, కబుర్లు చెప్పుకోవచ్చు. ఆట సమయం అయిపోయాక చక్కగా నీవు తరగతికి వెళ్ళిపోవచ్చు, కానీ ఈ అవకాశం ఒక వారం రోజులు మాత్రమే. ఈ కాలంలో నీవు తరగతిలో ఉన్నప్పుడు , బయట ఉన్నప్పుడు ఎవరు ఎగతాళి చేసినా బాధపడకూడదు. నవ్వుతూ వారితో మాట్లాడు. ఆ షరతుకు ఒప్పుకుంటేనే నిన్ను సీతాకోకచిలుక గా మారుస్తా'అని పూల దేవత అంది. రమ్య ఆలోచించి "అలాగే నన్ను సీతాకోకచిలుకలా మార్చండి, మీరు చెప్పినట్లే నడుచుకుంటా"అని ఒప్పుకుంది. పూల దేవత రమ్య ను సీతాకోకచిలుక గామార్చింది . రమ్య తనను చూసుకుని మురిసిపోతూ పూల తోటలో పువ్వుల మీద వాలి, వాటితో కబుర్లు చెప్పుకొని, వాటితో ఆడుకుని చక్కగా గడిపింది. పూల తోటలో ఆడుకుంటున్న రంగురంగుల సీతాకోకచిలుకలతో కూడా ఆనందంగా గడిపింది. తరగతి గంట అవ్వ గానే హుషారుగా తరగతి గది కి వెళ్ళింది. తోటి పిల్లలు తన ను ఏదో అంటున్నా ఏమాత్రం బాధపడలేదు. నవ్వుతూనే వారితోమాట్లాడింది. రెండో రోజు అలాగే గడిచింది. రమ్యను ఎగతాళి చేసే పిల్లలు , రమ్య ఉడుక్కోకపోవడంతో పాటు తమతో స్నేహంగా మాట్లాడడం చూసి ఆశ్చర్యపోయారు. రోజురోజుకీ రమ్యను ఎగతాళి చేసే పిల్లల సంఖ్య తగ్గిపోయింది. రమ్యతో స్నేహంగా మెలిగే వారి సంఖ్య పెరిగింది. రమ్య రోజు బడి విరామ సమయంలో, ఆటల గంట సమయంలో పూల తోట దగ్గరకు వెళ్లి సీతాకోకచిలుకలా మారి పూలతో చక్కగా ఆడుకునేది, ఆనందంగా ఆరోజు సంగతులు చెప్పేది. ఇలా వారం రోజులు గడిచేసరికి తరగతిలో రమ్యను ఎవరు కూడా హేళన చేయడం మానేశారు. స్నేహంగా ఉండటం ప్రారంభించారు. ఆట్లాడుకుందామని కూడా పిలిచేవారు. ఎందుకంటే రమ్య ఉడుక్కోకపోవడం, వాళ్ళు ఏమన్నా నవ్వేయడం కారణం. రమ్యకు చాలా ఆనందం కలిగింది. వారం తర్వాత తాను ఎలాగూ సీతాకోకచిలుకలా మారనని రమ్యకు తెలుసు కాబట్టి పూల తోట దగ్గరకు వెళ్లి పువ్వులను పలకరిస్తూ, పూల దేవత ను మనసులోనే ధ్యానించి పిలిచింది. ప్రత్యక్షమైన పూల దేవతతో"అమ్మ! నాకు ఈ వారం రోజులు చాలా ఆనందం కలిగించడమే కాక, మీరు చెప్పిన విధముగా నడుచుకోవడం వలన తరగతిలో , బడిలో నన్నెవరూ హేళన చేయడం లేదు. నాతో స్నేహంగా మెలుగుతున్నారు,మీకు నా కృతజ్ఞతలు"అని చెప్పింది. అప్పుడు పూల దేవత"అమ్మ రమ్య! మనల్ని ఇతరులు హేళన చేసినప్పుడు, మన మనసుకు బాధ కలగడం సహజం. కానీ ఆ బాధను వాళ్ళ ముందు ప్రకటిస్తే వాళ్లు మరింత బాధ పెడతారు. వాళ్లు మనలను హేళన చేసినా నవ్వేస్తూ ముందుకు వెళితే , వాళ్లే హేళన చేయడం మానేస్తారు. వారేదో అన్నారని మనం బాధపడుతూ అక్కడే నిలిచిపోతే జీవితంలో ముందడుగు వేయ లేము. నీ ఆనందమే నిన్ను ముందుకు నడుపుతుంది. నువ్వు ఏ స్థాయిలో ఉన్న ఈ మాట మర్చిపోకు."అని చెప్పి పూల దేవత అదృశ్యమైంది. రమ్య పూల దేవతకు కృతజ్ఞతలు చెప్పుకొని ఆనందంగా పిల్లలను పలకరిస్తూ తరగతి గదికి వెళ్ళింది.ఆ తర్వాత నుండి బడిలో అందరితో కలిసి ఆటలాడుతూ ఆనందంగా చదవసాగింది.

**మొర్రి గోపి**
**కవిటి, శ్రీకాకుళం జిల్లా**
**8897882202**

# పదేళ్ల తెలంగాణ పాలనలో అభివృద్ధి శూన్యం

(మొదటిపేజీ తరువాయి)



ఎదురు చూస్తున్నారని, పేపర్ల లీక్‌తో వారు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రధాని మోదీ, కేసీఆర్ కలిసి ప్రజల డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని, ఒకిరిక ఒకరు సహకరించుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రజా పాలన అంటే ఏంటో చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతు న్నాయని రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తొలి కేబినెట్ సమావేశంలోనే 6 గ్యారెంటీలపై సంతకం పెట్టి అమలు చేస్తామని స్పష్టం చేశారు. మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. అలాగే వారి ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 వేస్తాం. ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ.15 వేల చొప్పున సాయం అందిస్తాం. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తాం.' అని రాహుల్ వివరించారు. హైదరాబాద్ అశోక్ నగర్ లోని నిరుద్యోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నానని, రాష్ట్రంలో పేపర్ లీకేజీ వల్ల వారు ఎంతో నష్టపోయారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఖర్చు చేసి పరీక్షలకు సిద్ధమైతే, అవి రద్దవడంతో వారి బాధలు వర్ణనాతీతమని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగులకు రూ.5 లక్షలతో యువ వికాసం అమలు చేస్తామని చెప్పారు. ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్లు నిర్మిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని బీఆర్ఎస్ అంటోందని, 'కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. మీరు ఏ స్కూల్ చదివారో ఆ స్కూల్ కట్టించింది కాంగ్రెస్ పార్టీ.' అని పేర్కొన్నారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును రికవరీ చేసి కాంగ్రెస్ ముఖ్యమంత్రితో ఆ నగదును పేదల అకౌంట్ లో వేస్తామని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ ఒక్కటయ్యాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు.

# పొన్నంకు ఎన్నికలప్పుడే గౌడన్నలు గుర్తొచ్చారా?

## ప్రణవ్ అనే నేను..

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తానని హామీ ఇస్తున్నాను...

### ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్





**జమ్మికుంట నవంబర్ 26 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వొడితల ప్రణవ్ అనే నేను... హామీ ఇస్తున్న... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేస్తానని మాట ఇస్తున్న అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో బాండ్ పేపర్ పై సంతకం చేశారు. సోమవారం ఇల్లంతకుంట దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన విలేకరుల సమక్షంలో బాండ్ పేపర్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆరు గ్యారెంటీలు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అందే వరకు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని మండలానికో స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని, కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు ప్రతి మండలంలో అంతర్జాతీయ స్థాయి పాఠశాలల నిర్మాణం చేపడుతామని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, ఆ పార్టీల నాయకుల మోసపూరిత మాటలను ఎవరు నమ్మవద్దన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

## వాహనంలో సంచరిస్తూ నగరంలో 241వ అన్నదాన కార్యక్రమం



**పద్మారావు నగర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** వాహనంలో సంచరిస్తూ హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు నిరాశ్రయులు, మతి స్థిమితం కోల్పోయి ఆకలితో ఉన్నవారిని గుర్తించి 241వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు ఖుషి కోమల్, అఖిల్, ఇఫ్రాన్, శుభం, సాయికిరణ్, సాయి మొదలగువారు పాల్గొన్నారు.

## హనుమకొండ వాగ్దేవి ఫిజియోథెరపీ కళాశాలలో ఆస్టియోపతి వర్క్ షాప్



**హనుమకొండ నవంబర్ 27 (ప్రజామంటలు):** వాగ్దేవి ఫిజియోథెరపీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాపులో "ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ ఆస్టియోపతి మెడిసిన్" మాల్టా ఇటలీ దేశం నుండి ప్రొ. ఎన్రికో బాద్రేట్టీ, అసిస్టెంట్ ప్రొ. మీర్ కో అడిసియో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఫిజియోథెరపిస్టులకు ఆస్టియో పతిక్ మెడిసిన్, చికిత్స ద్వారా మెడ, ఛాతి, నడుము, పక్కటేముకలు, భుజం, మోచేతి, మనికట్టు, తుంటి, మోకాళ్లు, పాదాలలో కండరాల ద్వారా వచ్చే రుగ్మతలకు మందులు లేకుండా కేవలం చేతుల ద్వారా ఎలా చికిత్స అందించాలో నేర్పించారు. ఈ వైద్యం ప్రపంచ దేశాలైన అమెరికా, జపాన్, చైనా, యూరప్ దేశాలలో ప్రాచుర్యం పొందిందని వివరించారు. ఈ తరహా వర్క్ షాప్ హనుమకొండలో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా. సిహెచ్ దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ వాహిని దేవి, ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ రెడ్డి లు కో.ఆర్డినేటర్ డా. జే. చిరంజీవిని అభినందించారు. వర్క్ షాప్ లో నేర్చుకున్న మెలకువలు సరైన పద్ధతులలో ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఎన్నికల వేళ ప్రజలు అధికారులకు సహకరించాలి

### వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు



**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు పోలింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, అగ్గిపెట్టెలు, నీళ్లబాటిళ్లు, ఇంకు బాటిల్స్ నిషేధం అని తెలిపారు. నిషేధిత పేలుడు పదార్థాలు, ఆయుధాలు, బాణాసంచాలు తీసుకువెళ్లకూడదని తెలిపారు. ఎవరైనా ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేస్తే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు కానీ, పార్టీ గుర్తులు పెట్టుకొని ఎవరినైనా మభ్యపెట్టినచో వారిపై యంసిసి కోడ్ ఆక్ట్ ప్రకారంగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అవుతాయి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా పోలింగ్ అధికారులకు, సెక్యూరిటీ ఉన్న పోలీస్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్లు ఎన్నికల నిబంధనలు పాటించి, నియమావళి ప్రకారముగా ఓటు హక్కు వినియోగించుకావాలని కోరారు.

## పొన్నంకు ఎన్నికలప్పుడే గౌడన్నలు గుర్తొచ్చారా?

### గౌడన్నలకు ఏమి చేశావో శ్వేతపత్రం విడుదల చెయ్ గౌడ దొర పొన్నం

### కులాల మధ్య చిచ్చు పెట్టిన పొన్నం ప్రభాకర్

### పొన్నం ప్రభాకర్ దేశిని చిన మల్లయ్య కాలిగోటికి సరిపోడు

### ప్రచార బ్యానర్ల పై పొన్నం ప్రభాకర్ గౌడ్ అని పేరు ఎందుకు పెట్టుకోలేదు?

### పొన్నంపై విరుచుకుపడ్డ మండల గీత కార్మికులు



**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వంగ రవీందర్ మాట్లాడుతూ. ఎంపీగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ గౌడన్నలకు ఏమి చేశాడో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పెట్టించలేదని, ఏ గ్రామంలోనైనా కమ్యూనిటీ హాల్ నిర్మించావా అని ప్రశ్నించారు. కరీంనగర్లో డిపాజిట్ గల్లంతయి దిక్కుతోచక గౌడ కులం పేరుతో హుస్నాబాద్ కు వచ్చి కులాల మధ్య చిచ్చు పెట్టిన పొన్నంను ఓడించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వివిధ మండలాల గౌడ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటి వరకు బ్యానర్ పై గౌడ్ అని పేరు ఎందుకు పెట్టుకోలేదని సవాల్ విసిరారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడన్నలు విలవిల

గత ప్రభుత్వంలో కులవృత్తులు కనుమరుగైనాయని, గతంలో ఆప్కారి అధికారులతో నానా ఇబ్బందులు పడ్డామని అన్నారు. తాటి చెట్లపై అదనపు పన్నులు బలవంతంగా రుద్ది గౌడన్నల బతుకులు చిద్రం చేశారని అన్నారు. అప్పటి అధికారుల వేధింపులు తాళలేక అనేకమంది గౌడన్నలు తమ జీవనోపాధినే వదిలేశారని అన్నారు.

### టిఆర్ఎస్ వచ్చాకే గీతా కార్మికుల్లో వెలుగు

బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ప్రత్యేకంగా గౌడ కులస్తులకు చెట్ల పన్నులు రద్దుచేసి, వైన్ షాపుల్లో 15% రిజర్వేషన్, ఐదు లక్షల ఎక్స్గ్రేషియా, కల్లు దుకాణాలు తెరిపించారు. అత్యంత ప్రతిష్టాత్మక నీరా ప్రాజెక్టును చేపట్టారు. హరితహారంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం, 50 సంవత్సరాలు దాటిన గౌడన్నలకు రూ.2016 పింఛన్, తాటి, ఈత వనాలకు జాతీయ ఉపాధి పథకాన్ని అనుసంధానం చేశారని అన్నారు.

### మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యపై కపట ప్రేమ:

పొన్నం ప్రభాకర్ ఎన్నికల సందర్భంగా దేశిని చిన మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేయడం ఆయన సేవలు పొగడడం కపట ప్రేమ అని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఆయన కాలిగోటికి సరిపోవడం అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 42 వేల పైచిలుకు గీతా కార్మికులు ఉన్నారని, వారంతా తనకే ఓటు వేస్తారనే భ్రమలో పొన్నం ఉన్నారని అన్నారు. దాదాపు 140 గ్రామాల్లోని గీత కార్మికులు 80 శాతం టిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు.

### మంచి మనసున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్

గత పది సంవత్సరాల కాలంలో సతీష్ కుమార్ ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గంలో గౌడ కమ్యూనిటీ హాల్స్ నిధులు, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం కానీ, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కానీ, విద్యార్థులు ఉన్నత చదువులకై గౌడ కులస్తులకు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ వచ్చినంకనే గౌడన్నల సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న గౌడ ప్రతినిధులు: ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కేడిసిసి డైరెక్టర్ శ్రీపతి రవీందర్, బిఆర్ఎస్ గౌడ మహిళా స్టేట్ చైర్మన్ పూదరి రాజేశ్వరి, బొమ్మగాని అనురాధ, నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, మండలాల అధ్యక్షులు పరశురాం గౌడ్, రాజేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీరన్న గౌడ్, శ్యాంసుందర్ గౌడ్ నాయకులు కుమారస్వామి గౌడ్, రవీందర్ గౌడ్, సురేష్, యాదగిరి, ఆకాష్, ప్రశాంత్ స్థానిక నాయకులు మార్పాటి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ళపల్లి జయంత్, గడ్డం వెంకన్న, మూల రాము, వంగ శ్రీనివాస్, వంగ కృష్ణమూర్తి, కాసగోని జనార్ధన్, నల్లగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ "ఉద్యమ దివిటీలకు" దిక్కెవరు ?

### సర్వం త్యాగం చేసినా ఉద్యమకారులను గుర్తించని ప్రభుత్వం

### భీమదేవరపల్లి మండల ఉద్యమకారుల వినూత్న ప్రయత్నమే "ఆర్థిక భరోసా"



**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎన్నో త్యాగాలు చేసి, లాఠీ దెబ్బలు తిని, జైలు జీవితం గడిపి, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన "ఉద్యమ దివిటీలకు" దిక్కు లేకుండా పోయిందని జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను ప్రభుత్వము, పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సందర్భంలో భీమదేవరపల్లి ఉద్యమకారులు ఓ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ప్రజా సంఘాలు, దాతల సహాయంతో "ఆర్థిక చేయూత" ను అందిస్తున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమకారుడు శ్రీరామోజు బ్రహ్మం రోడ్డు ప్రమాదంలో, మాడుగుల భానుప్రసాద్ రెండుసార్లు రోడ్డు ప్రమాదానికి గురైతే ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం, కొత్తపల్లి గ్రామానికి చెందిన మైలగాని సాంబరాజు కరోనాతో మరణించగా వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను అందించారు. కాగా గత నెల 26న క్యాన్సర్ తో మరణించిన చెప్యాల జ్యోతి కూతుళ్లకు ఆదివారం 4 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ప్రజా సంఘాలు, ఉద్యమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి "ఆక్సిజన్" లాగా దోహదపడుతున్న దాతలు సమాజంలో ప్రేరణగా నిలబడుతున్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర సంపత్ కుమార్, తాళ్లపల్లి ఐలయ్య, రేణికుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి మధుకర్, నాగిళ్ల చందర్, సుధాకర్, మాట్ల వెంకటస్వామి, సురేష్, సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, రాజకుమార్, అశోక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరవిందును గెలిపించండి

### బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్ష, కార్యదర్శులు



**కోరుట్ల నవంబర్ 28 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు కోసం బిజెపి మహిళా పట్టణ అధ్యక్షురాలు ఐలాపురం పద్మారాణి ప్రచారం. ఇంటింటికి తిరుగుతూ మోడీ ప్రవేశపడుతున్న పథకాల గురించి ప్రచారం చేశారు. మన కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ గెలుపు కోసం కోరుట్ల పట్టణ మహిళ మోర్చ సభ్యులు పట్టణంలో హాస్పిటల్ లోని వివిధ డాక్టర్స్ ని కలిసి అరవింద్ గెలుపు కోసం కృషి చెయ్యాలని కోరారు. తెలంగాణ బీజేపీ సంకల్ప్ పత్రం (మ్యానిఫెస్టో) విడుదల చేసిన అమిత్ షా తెలంగాణ ప్రజలకు అన్ని విధాల పథకాలు వర్తించాలని సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో సంకల్ప్ పత్రం విడుదల. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రుల్లో అర్హత గల కుటుంబాలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు. ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్న పేద కుటుంబాలకు సంవత్సరానికి 4 ఉచిత సిలిండర్ రీఫిల్ లు. గల్ఫ్ లో ఉన్న కార్మికుల కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు. ఆడబిడ్డ భరోసా కింద అమ్మాయి పుట్టిన సంవత్సరం బీజేపీ ప్రభుత్వమే ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తుంది. అమ్మాయికి 21 సంవత్సరాలు చేరిన తర్వాత రూ. 2 లక్షల విత్ డ్రా చేస్కోవచ్చు. ప్రస్తుతం కేంద్రం ఎకరాకు ప్రతీ పంటపై ఎరువులపై అందిస్తున్న రూ.18,000 సబ్సిడీకి తోడు అదనంగా చిన్న, సన్నకారు రైతులకు రూ. 2500 అందించనుంది. రాజ్యాంగ విరుద్ధంగా ప్రస్తుతం అమల్లో ఉన్న మత ప్రాతిపదికన అందిస్తున్న రిజర్వేషన్లను ఎత్తవేసి ఆ వాటా రిజర్వేషన్లను వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు అందించనుంది. మోడీ యొక్క పథకాలను అన్ని విధాల ఇంప్లిమెంట్ అయ్యేలా మన కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి ప్రతి సభ్యురాలికి అన్ని పథకాలు అందేలా చూస్తారని కోరారు. మహిళ మోర్చా అధ్యక్షురాలు ఐలాపురం పద్మారాణి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణిమ చౌదరి, ప్రధాన కార్యదర్శి ప్రియాంక, గాయత్రి, ఉపాధ్యక్షురాలు, మాధురి, స్వప్న కార్యదర్శులు, లావణ్య, సుజాత, లత, మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో గెలిపించండి బాసటగా నిలుస్తా

### హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్





**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** రాబోయే ఎన్నికలలో తనను మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి పెండింగ్ పనులను పూర్తిచేసే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులతో, డప్పు చప్పుళ్ళతో బిఆర్ఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి 16 లక్షలు కేటాయిస్తే సదరు సర్పంచ్ ఏమి చేశాడో ప్రజలకు తెలుసని అన్నాడు. గ్రామంలోని అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి తెల్లరేషన్ కార్డు మహిళలకు రూ. 3000 ఇస్తామన్నారు. అదేవిధంగా స్మశాన వాటిక పనులను పూర్తి చేసి, తానే స్వయంగా బిల్లుల కొరకు ఎదురు చూడకుండా గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల చూసి ఓర్వలేక కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకుంటే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిగా మార్చివేస్తారన్నారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, రైతుబీమా, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్ పార్టీలకతీతంగా అందరికీ ఇచ్చామన్నారు. కొందరు కొత్త నాయకులు వచ్చి మాయ మాటలు చెప్పి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దు అని సూచించారు. మూడోసారి ముచ్చటగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల సురేందర్, గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగం రమేష్, మేకల కొమురయ్య, కో. ఆప్షన్ మెంబర్ షరీఫోద్దీన్, ములుకనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోలాటం ఆడే మహిళలకు రూ. 5000 భృతి ఇవ్వాలని వేడుతున్న మహిళలు



**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామంలో కోలాటం ఆడే మహిళలు ఒక్క ఎల్కతుర్తి గ్రామంలోనే దాదాపు 125 మంది ఉన్నారు. ఈ కోలాటం మహిళలను కళాకారులుగా గుర్తించి నెలకు 5000 పింఛన్ లాగా ఇవ్వాలని కోరడమైనది. ఈ 125 మందిని గవర్నమెంట్ ఏదో ఒకరకంగా ఆదుకోవడం వలన మహిళా కళాకారులుగా ఎదిగే అవకాశం ఉన్నందున కళాకారుల బృందంలో చేర్చి ఈ మహిళలందరికీ జీవనభృతిగా ఆదుకోవాలని కోరడమైనది. ఇందులో నర్ర సరూప నర్ర పుష్పలత, అర్ధం రమ, అయిత స్వరూప, అంబాల ఈరమ్మ, అంబాల లక్ష్మి, అంబాల మమత, శనిగరపు కరుణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 27 (ప్రజామంటలు):** రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎ న్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆర్.డి.ఓ. తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళ లు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్నికల ప్రచార సమయం భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 4 గంటలకు ముగు స్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుం దని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతిని ధులకు, అభ్యర్థులకు సమాచారం అం దించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్ర చారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వ హణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలన్నారు. పోలింగ్ అ నంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పో లింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులునిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి రమాదేవి సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్‌ల ఓటమిల లక్ష్యంగా పనిచేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి వుట్కూరి రాములు పిలుపు





**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వుట్కూరి రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలి. బిజెపి బిఆర్ఎస్ లను ఓటమి లక్ష్యంగా ప్రజలంతా పనిచేయాలి పిలుపునిచ్చారు. సీపీఐ బలపర్చిన హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించగలరని వారు కోరారు. అదేవిధంగా గతంలో ఎంపీగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ మన గోపాలపూర్ కు ఎన్నో నిధులు తీసుకో వచ్చారు.అదేవిధంగా ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొంది కూడా మనకు అక్ఎన్నో రకాలుగా నిధులు తీసుకొస్తారని వి రాములు కోరారు. అదేవిధంగా ఈరోజు కార్తీక మాసం సందర్భంగా గోపాలపురంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పొన్నం ప్రభాకర్ ని గెలిపించాలని రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో సిపిఐ కాంగ్రెస్ నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, నిమ్మల మనోహర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వుట్కూరి ప్రణీత్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ మండలం అధ్యక్ష కార్యదర్శులు ముంజ పూర్ణ గౌడ్, మాచర్ల రాజా గౌడ్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తాళ్ల తిరుపతి, పెండ్యాల తిరుపతి, చిదురాల శ్రీనివాస్, వుట్కూరి రవి, బోయినపల్లి రత్నాకర్ రావు, కోదాటి ఉపేందర్ రావు, గడ్డం లక్ష్మీనారాయణ, వుట్కూరి భాస్కర్, శ్రీపతి మణికిరణ్, కర్రె రాజేష్, కాశీరాజు మహేష్, పెండ్యాల రాకేష్, కాలేశ్వరం శ్రీనివాస్, తాళ్ల అమరేందర్, వి. ప్రభాకర్, శ్రీపతి మనోజ్, మారుపాక సందీప్, మాచర్ల మనోజ్, జనగాని ప్రణీత్, ముంజ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

## బిఆర్ఎస్ వర్కింగ్ కమిటి చైర్మన్ మంత్రి కెటిఆర్




**వెల్గటూర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** కాంగ్రెస్ గెలిస్తే కరెంటు ఉండదని, కరెంటు కావాలంటే కారు గుర్తుకు ఓట్లేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ కమిటి చైర్మన్ మంత్రి కెటిఆర్ కోరారు. సొమవారం ధర్మపురి నియోజక వర్గం వెల్గటూర్ మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్క అవకాశం అంటు వస్తున్న కాంగ్రెస్ కు ఇప్పటికే 11 సార్లు అవకాశం ఇచ్చినా చేసిందేమిలేదని కె టి ఆర్ విమర్శించారు. కొప్పుల ఈశ్వర్ పై పలుమార్లు ఓడిపోయిన అభ్యర్థి తిరిగి పోటిచేస్తూ ఈ సారి గెలవకపోతే చచ్చిపోతానని ఓటుకోసం ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆయనకు ఓట్లేస్తే ప్రజలు చచ్చిపోతారని కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మన్ కుమార్ ను దృష్టిలో పెట్టుకుని కె టి ఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే అధోగతేనని ధర్మపురి ఎమ్మెల్యేగా మంచి వ్యక్తి కొప్పుల ఈశ్వర్ ను కారు గుర్తుకు ఓట్లువేసి గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. రైతుబందు కు ఎన్నికల కమిషన్ అనుమతిస్తే కాంగ్రెస్ వాళ్లు అడ్డుకున్నారని ,నియోజకవర్గంలో సీఎం హామీ ఇచ్చినట్లు దళితబందు అందరికి అందజేస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే సిఎం కెసిఆర్ ప్రకటించిన కొత్త హామీలన్నింటిని అమలు చేస్తామని కెటిఆర్ తెలిపారు. అదికార పార్టి కాబట్టి కొంతమంది తమపై అలుగుతారని, 'అలుగుడు అలుగుడే కారుపై ఓట్లు గుద్దుడు గుద్దుడే' నని కెటిఆర్ అన్నారు. రాష్ట్రంలో గెలిచేది బిఆర్ఎస్ పార్టేనని, కారు గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఆరు గ్యారెంటీలపై ఇంటింటికి కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం



**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా పొన్నం ప్రభాకర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ తో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 స్కీముల గ్యారంటీలను ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. మహాలక్ష్మి పథకం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, గృహజ్యోతి, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం, విద్య భరోసా కార్డు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇలాంటి మరెన్నో పథకాలను అమలులోకి తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, సదానందం, మడిపల్లె సదానందం, మాచర్ల కుమార్, చాగంటి వెంకటేశ్వర్లు, డబ్బా శంకర్, డిష్ అశోక్, బెల్లంపల్లి కుమార్, శ్రీనివాస్, రాకేష్, సదానంద, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుందరకాండ పారాయణము ముగింపు



**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా, గత వారం సుందర కాండ పారాయణము ప్రారంభమయి ఈరోజు ముగింపు జరిగింది. కలశ ఉద్వాసన జరిపి, సంప్రోక్షణ చేశారు. సాయంత్రము స్వామికి అభిషేకం చేసి అలంకరణ చేశారు. భక్తులకు అల్పాహారం యేర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమం ఆలయ అద్యక్షులు బట్టు సుధాకర్, వీరబత్తిని శ్రీనివాస్, కొత్తపెల్లి నాగభూషణం, రావికంటి రాములు, అనంతుల ప్రేమ్, ఎర్ర రంజిత్, ఊటూరి ఉమాపతి, నూనే రాధా కిషన్, మానుక సంతోష్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం ఆలయ కార్యవర్గము, భక్తులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై వీడియో సమావేశం పాల్గొన్న జిల్లా కలెక్టర్



**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు ఈ నెల 30 న జరుగనున్న సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రతీ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ బూత్ స్థాయి అధికారులతో వెంటనే పూర్తిచేయాలని, రిజిస్టర్ లో ఎకనాలేడ్జ్ మెంట్ తీసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిచేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

## జిల్లా ఎస్పీ శ్రీసన్ ప్రీత్ సింగ్






**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా 10 బి ఎస్ ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకి రావడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర బలగాల అధికారులతో ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల పై ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతు ందన్నారు. కేంద్రం సాయుధ బలగాలు ను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూమ్, కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. అలాగే చెక్ పోస్ట్ దగ్గర పటిష్ట నిగా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధి కారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా మరియు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు, చెక్ పోస్ట్ లు, జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితుల గురించి బిఎస్ఎఫ్ అధికా రులకు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు, బిఎస్ఎఫ్ అడిషనల్ కమాండెంట్ లియాన్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్.బి. ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్ఐ జానీమియా, బిఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# భారాస గెలిస్తే అంతటా దళితబంధు అమలు

## మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి నవంబర్ 26 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ను గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన విధంగా నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు పథకం అమలు చేసి తీరుతామని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు రాజక్కపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార యాత్రలో పాల్గొని మాట్లాడారు గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి గురించి ఎన్నడు పట్టించుకోలేదని నేడు ఎన్నికలు రాగానే మళ్లీ ప్రజల్లోకి వచ్చి అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడగడానికి వస్తున్నారని కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ గెలిస్తే తిరిగి కష్టాలు తప్పవని ప్రజలకు కొప్పుల ఈశ్వర్ సూచించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని కొప్పుల ఈశ్వర్ వివరించారు మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో వెళ్ళినప్పుడు ప్రజలు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు తన గెలుపుకు సహకరించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**వెల్గటూర్ పర్యటనలో భాగంగా కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి, జగిత్యాల పట్టణ అసెంబ్లీ ఇన్చార్జి జి. రాజేశం గౌడ్**

## ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి నవంబర్ 26 (ప్రజామంటలు):** జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట శానబండ వెంకటాపూర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నప్పటికీ ప్రజల వెంటే ఉంటూ సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతున్నానని 10 ఏళ్ళుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఆరు గ్యారెంటీలే పథకాల హామీ నెరవేర్చి తీరుతానని అడ్లూరి అన్నారు. నియోజకవర్గంలో తాను ఎన్నికల ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కార్యకర్తలు ఈసారి ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం కోసం సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సొన్నాయిల భరత్ జన్మదిన వేడుకలు

**ఇందుర్తిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన నాయకులు**



**చిగురుమామిడి నవంబర్ 27 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ప్రజామంటలు దినపత్రిక (రిపోర్టర్) తో పాటు యూట్యూబ్ ఛానల్ అధినేత సోన్నాయిల భరత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం రోజున గ్రామంలో నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు భరత్ జన్మదిన సందర్భంగా నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు నాయకులు శాలువా కప్పి కేక్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అతి చిన్న వయసులోనే అతి తక్కువ కాలంలో అటు నాయి బ్రాహ్మణ అధ్యక్షునిగా వృత్తికి న్యాయం చేస్తూ విలేకరుగా నీతి నిజాయితీలతో మంచి గుర్తింపు పొందాడని గ్రామస్తులు, నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అందే స్వామీ, మాజీ ఎంపిటిసి ఆకుల మొగిలి, నాయకులు కంది రాజశేఖరెడ్డి, కాంతాల శ్రీనువాసు రెడ్డి, ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు చేలుపురి విష్ణమ చారి, డా. శ్రీను, అందే పుల్లయ్య, బందేల శ్రీనివాస్, కత్తి స్వామీ, ఎండీ ఉ సమన్, అందే పరుశుములు గుమ్మడి బాలయ్య, అందే బుమాయ్య,అందే సతీశ్, కంది మల్లారెడ్డి, అందే సంపత్, బుర్రకి సంతోష్, శ్రీరాముల లక్ష్మణ్, ప్రశాంత్, వాజిత్, కిషన్, గ్రామ యువకులూ తదితరుల పాల్గొన్నారు.

## ఎన్నికల సిత్రం ఉండమ్మా...! బొట్టు పెడతా...!



**సనత్ నగర్, నవంబర్ 27 (ప్రజామంటలు):** ఈసారి చాలా చోట్ల ట్రయాంగిల్ పోటీతో అసెంబ్లీ ఎన్నికల వాతావరణం హీటెక్కింది. పోటా, పోటీగా, సరికొత్త పద్దతులతో ప్రచారంలో ఆయా పార్టీల శ్రేణులు దూసుకెళ్తున్నారు. సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ లో సీసీ నగర్ ఫేజ్-3, బూత్ నెంబర్ 110 పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు బస్తీలో ఇంటింటికి తిరుగుతూ, మహిళలకు బొట్టు పెడుతూ సోమవారం బస్తీలో మంత్రి తలసాని ప్రచారం ఉంది..తప్పకుండా రావాలి అంటూ ఆహ్వానించారు. సాధారణంగా ఇండ్లల్లో శుభకార్యాలు నిర్వహించేటప్పుడు మహిళలు తమ బంధువులు, తెలిసిన వారి ఇండ్లకు వెళ్ళి, మహిళలకు పసుపు, కుంకుమ పెట్టి ఆహ్వానించడం ఆనవాయితీ, ఇప్పుడు ఈ ఎన్నికల్లో ఇదే పద్ధతిని ఫాలో అవుతూ, కొత్త ట్రెండ్ ను సెట్ చేస్తున్నారు.

## కోతుల నడుమలో బీసీ యూత్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామం బీసీ యూత్ నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో దాదాపు 50 మంది చేరడం జరిగినది. మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.... 6 గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ గెలిచిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీపై తొలి సంతకం అని చెబుతూ ప్రతి ఆడబిడ్డకు నెలకు 2,500 చొప్పున ఇస్తామని తెలుపుతూ కౌలు రైతుకు కూడా రైతుబంధు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు పొన్నం ప్రభాకర్ కే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఈటల కోటకు బీటలు పడ్డట్లేనా...?

**ఈటల కోసం వచ్చిన జనం ప్రసంగిస్తుండగానే సభ మొత్తం ఖాళీ**

**జనం వెళ్తుండగా గేట్లు మూసిన ఆగని జనం**

**ఈ దెబ్బతో ఈటల ఓటమి ఖరారైనట్లే చర్చిస్తున్న విశ్లేషకులు**

**అతివిశ్వాసమే ఈటల కొంపముంచిందని గుసగుసలు**

**రెంటికి చెడ్డ రేవడిలా ఈటల పరిస్థితి**

**మూడవ ప్లేస్ లో ఈటెల అంటున్న జనం**





**జమ్మికుంట నవంబర్ 27 (ప్రజామంటలు) :** సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సకల జనుల విజయ సంకల్పసభ జరిగింది. ఈ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరయ్యారు. దీనికోసం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ జన సమీకరణ చేశారు. అయితే అమిత్ షా మాట్లాడిన అనంతరం ఈటల రాజేందర్ ప్రసంగించారు. ఈటల ప్రసంగం ప్రారంభం కాగానే గ్రౌండ్ మొత్తం ఖాళీ అయినటువంటి పరిస్థితి ఏర్పడ్డది. దిక్కుతోచని పరిస్థితులలో అక్కడున్న బీజేపీ కార్యకర్తలు కళాశాల గ్రౌండ్ గేట్లు మూసే ప్రయత్నం చేశారు, అయినప్పటికీ సభకు వచ్చిన ప్రజలు తిరగబడి గేట్లు తెరుచుకొని వెళ్లిపోయారు. ఒక దిక్కు ఈటల రాజేందర్ మాట్లాడుతుండగా, ఇటు గ్రౌండ్ మొత్తం ఖాళీ అవుతున్నది, అక్కడికి వచ్చినటువంటి జనం ఈటల రాజేందర్ కు ఇదే చివరి మీటింగ్ గా బహిరంగంగానే చెప్పుకుంటూ బయటికి వెళ్లడం కనిపించింది. అతి విశ్వాసమే ఈటల రాజేందర్ కొంప ముంచిందని, నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవట్లేదని, ఉప ఎన్నికల్లో చంపుకుంటారో.. సాదుకుంటారో.. అని సెంటమెంట్‌తో గెలిచి, జనరల్ ఎన్నికలు రాగానే హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలను వదిలేసి గజ్వేల్ కు వెళ్లి అక్కడ పోటీ చేయడంతో ప్రజల్లో విరక్తి పుట్టినట్లుగా జనాలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు ఈటల రాజేందర్ మాట్లాడుతుండగానే సభా ప్రాంగణం మొత్తం ఖాళీ అవడం అనేది దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అయితే ఈటల రాజేందర్ ప్రసంగిస్తుండగా కొందరు విలేకరులు గ్రౌండ్ ఖాళీ అవుతున్నటువంటి దృశ్యాలను వీడియోలు తీయగా సభా ప్రాంగణంలో ఉన్న బీజేపీ కార్యకర్తలు విలేకరులతో గొడవకు దిగడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. వీడియోలు తీయకుండా ఆపవచ్చు కానీ, జనాల్లో ఈటలపై ఉన్న వ్యతిరేకతను ఎవరూ ఆపలేరు అనే విషయాన్ని కార్యకర్తలు అర్థం చేసుకుంటే మంచిదని రాజకీయ విశ్లేషకులు తమ, తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనా ఈటల రాజేందర్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైనట్లుగా నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈటల మాటలే వింటలేరు, ఇక ఓట్లు ఏమి వేస్తారు అని సభకు వచ్చిన ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సమావేశం బీజేపీ కార్యకర్తల్లో నిరుత్సాహాన్ని నింపింది అనడానికి ఖాళీ కుర్చీలే నిదర్శనం.

## గులాబీ జెండా... తెలంగాణ ప్రజలకు అండ..



**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు ఆదివారం సాయంత్రం 8:30 గంటలకు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వొడితల ఇంద్రనీల్ బాబు హాజరయ్యారు. ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో దండేపల్లి, పోలాటిపల్లి, కేశవపురం, ఎల్కతుర్తి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కు మంగళ హారతులతో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాకముందు ఎట్లున్నది తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణను అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు సాయం కింద ఎకరాకు 16000 గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు. ఆసరా పెన్షన్ 5016. అర్ణ పూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు పై సన్నబియ్యం సరఫరా. ఇంటి జాగా లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు. అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూళ్లు. దివ్యాంగుల పెన్షన్ 6016. కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం కింద 15 లక్షల రూపాయలు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు మూడు వేల రూపాయలు. కేసీఆర్ బీమా పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి ఐదు లక్షల బీమా అమలు చేస్తామని. తెలంగాణలో మళ్లీ రాబోతున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం.మీరంతా కారు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీలకు చెందిన వారు సతీష్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్థిక సహాయం అందజేసిన రవీందర్



**గొల్లపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కమలేష్ వృద్ధ దంపతులు పేదరికంతోపాటు అనారోగ్యం బారిన పడ్డారని వారికి ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలియడంతో రవీందర్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ నర్సాపురం రవీందర్ వారికి సోమవారం 25 కిలోల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.... తను చేసింది కేవలం ఉడుత భక్తి మాత్రమేనని మనిషికి సహాయం చేయాలంటే ఉండవలసింది ధనం కాదని మంచి మనసు అని అన్నారు. ఎవరైనా మంచి మనసున్న దయా హృదయులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ తో పాటు అశోక్ కమలేష్ కుటుంబం పాల్గొన్నారు.

## బీఎస్పీ అభ్యర్థి అఖిలేష్ వినూత్న ప్రచారం

**బోయిగూడలో ఇంటింటికి పాదయాత్ర**



**సనత్ నగర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి, విద్యావంతుడు గుండబోయిన అఖిలేష్ ముదిరాజ్ ప్రచారంలో దూసుకెళున్నారు. బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ కు చెందిన అఖిలేష్ తన స్వంత డివిజన్ లో సోమవారం ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. బహుజన భరోసా పేరుతో పేదలు, మహిళలు, నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో చేర్చినట్లు ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కాన్షీ యువసర్కార్, బహుజన రైతుభీమా, దొడ్డి కొమురయ్య భూమి హక్కు, చిట్యాల ఐలమ్మ మహిళా జ్యోతి, భీం రక్షా కేంద్రాలు, ఫూలే విద్యా దీవెన, బ్లూ జాబ్ కార్డు, నూరేళ్ళ ఆరోగ్య భీమా, వలస కార్మికుల సంక్షేమ నిధి, షేక్ బందగీ గృహ భరోసా లాంటి పథకాలు మేనిఫెస్టో లో ఉన్నాయన్నారు. డివిజన్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించగా, మహిళలు మంగళ హారుతులతో స్వాగతం పలికారు. ముస్లిం సోదరి మణులు అఖిలేష్ చేతికి రక్షా కట్టి , తమ అభిమానం చాటారు. బీఎస్పీ కి చెందిన మహిళా కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి, ఓటర్లకు బొట్టు పెట్టి, ఏనుగు గుర్తుకు ఓటు వేసి, బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 30న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఎస్పీ అభ్యర్థి అఖిలేష్ ఓటర్లను కోరారు.


## కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదల



**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి మండలంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, రూ. 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండి చదువుకునే యువకులకు ఎలక్ట్రిక్ స్కూటీ, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయని వివరించి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భాజపా, భారాస, రెండు పార్టీలు ఒక్కటే. ఈ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ గాలి చూసి బీఆర్ఎస్ పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరామ్మ రాజ్యం రావాలంటే,బీఆర్ఎస్ అవినీతి పాలనను తరిమికొట్టాలి, ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అధికార పార్టీ పై వ్యతిరేకత పెరిగిందని, హుస్నాబాద్ సీటు ఓటమి నిర్ధారణ అయ్యిందని, అందుకే వారి కార్యకర్తలు పొన్నం పై తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుతున్నారని అన్నారు. 3 వ తేదీ నాడు చెల్లని రూపాయి ఎవరో తెలిసిపోతుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రానున్న 2 రోజుల్లో పొన్నం సమక్షంలో ఆ రెండు పార్టీల నుండి అధిక సంఖ్యలో చేరుతారని అన్నారు.

**తేనెటీగల పెంపకం ప్రాధాన్యతపై ఎస్ఆర్ యూనివర్సిటీ**

## వ్యవసాయ విద్యార్థుల ప్రదర్శన



**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజామంటలు):** గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ( ఆర్ఏడతబల్యూఈపో) లో భాగంగా - ఎస్ ఆర్ యూనివర్సిటీ - వ్యవసాయ విద్యార్థులు వి.లయ, బి. సుస్మిత, ఆ. అమృత శర్వాని, డి. కీర్తి, డి. పూజిత, మరియు జి.మనీషా దామెర గ్రామ ప్రజలకు తేనెటీగల పెంపకం, దానికి సంబందించిన పెట్టుబడి, రాబడి , కలిగే లాభాలను వివరించటం జరిగింది. ఇందులో భాగంగా అగ్రికల్చర్ అధ్యాపకులు సిహెచ్. సుచిత్ కుమార్ మరియు డా. రాథోడ్ లాల్ సింగ్, మాట్లాడుతూ తేనెటీగల పెంపకం అనేది తక్కువ పెట్టుబడి - ఎక్కువ రాబడితో కూడిన వ్యవసాయ అనుబంధ వ్యవస్థ అని, దీని వల్ల తేనె మాత్రమే కాదు, అనేక తేనెటీగ సంబంధిత పదార్థాలు రాబట్టుకోవచ్చని మరియు తేనెటీగలు చేసే పరాగసంపర్కము ద్వారా పంట ఉత్పత్తి కూడా పెంచుకోవచ్చని గ్రామ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాలా మంది రైతులు, గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి , పాలకవర్గం పాల్గోని, విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు.

prajamantalau daily pages (28-11)f_times of varha main (13-2).qxd 11/28/2023 5:03 AM Page 7



# కుల మతాల మధ్య చిచ్చు పెట్టె వారిని నమ్మకండి

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**కోరుట్ల నవంబర్ 27 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గంగ పుత్రులపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్న నేపథ్యంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.... గంగపుత్రులని కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్టు నిరూపిస్తే దేనికైన సిద్ధం అని అందరితో సోదరభావంతో ఉన్న కాబట్టే ప్రజాక్షేత్రంలో ఓటమి అనేది లేకుండ ఉన్నాననిన్నారు. గంగపుత్రులని స్వార్ధ రాజకీయం కోసం వాడుకుంటున్న కొందరిని ఉద్దేశించి అన్న మాటలు మాత్రమే అని గతంలో ఇదే అరవింద్ 'ఎల్లమ్మ తల్లికి చెప్పుల ముడుపు కడుత' అని హిందువుల మనోభావాలు కించపరిచిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టి చట్టాలను లొట్టపీసు చట్టాలు అని దళితులను కించపరిచిన వ్యక్తి ఈ అరవింద్, పదవుల కోసం రైతులను మోసం చేసిన వ్యక్తి ఈ అరవింద్, ఎంపీగా గెలిపిస్తే ఇల్లు కట్టిస్తా అని చివరికి మహిళలను మోసం చేసిన వ్యక్తి ఈ అరవింద్ అని దుయ్య బట్టారు. ఎంపీగా కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు రుపాయి పని చేయని ఈ వ్యక్తి రెచ్చగొట్టేల మాట్లాడితే మా ప్రజలు నమ్మరు. అహంకార అరవింద్ కు కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. దయచేసి ప్రజలు ఈ రెచ్చగొట్టే వారిని నమ్మవద్దని మీకు అండగా ఉండే డా. సంజయ్ కు కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు.

# దుర్గ అమ్మవారి ఓడిబియ్యంతో అన్న ప్రసాదం



**గొల్లపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం మందిరంలో ఆశ్వేజ మాసంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్నాము. అలాగే అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించుకున్న ఓడిబియ్యంతో ఈరోజు కార్తీక పౌర్ణమి కావున అట్టి ఓడిబియ్యాన్ని అన్న ప్రసాదం నిర్వహించారు. అలాగే అమ్మవారి నిత్య పూజ క్షీరాభిషేకం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు అమ్మవారి సేవకులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విజయ దుర్గ సేవా సమితి ఆలయ కమిటీ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపితోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి.. బొమ్మ శ్రీరామ్‌ని గెలిపించండి



**సైదాపూర్ నవంబర్ 27 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో బీజేపీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ ని గెలిపించాలి. సైదాపూర్ మండలం వెన్నంపల్లి ఎమ్మెల్యే గా బొమ్మ శ్రీరామ్ అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో బీజేపీ కార్యకర్తలు గడప గడప ప్రచారం చేపట్టారు. హుస్నాబాద్ నిజయోకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజలు బొమ్మ శ్రీరామ్ ని అధిక మెజారిటీతో గెలిపించాలి అని వెన్నంపల్లి బీజేపీ కార్యకర్తలు ఇంటింటి గడప గడప ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో చందుపట్ల రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలతో కొమిరెడ్డి కరమ్ చందు



**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు అడ్వకేట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరమ్ చందు గల్ఫ్ కార్మికుల కష్టాల పై సమస్యలపై మాట్లాడుతూ.... గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గల్ఫ్ బోర్డు ఎన్నారై సమస్యలపై గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేసి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ గలువులో చనిపోయిన వారి మృతదేహాలను తొందరగా ఇండియాకు తెప్పించే విధంగా మరియు వారి సమస్యల ఈ పక్కాగా ప్రణాళిక ఉంటుంది అని గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు జగిత్యాల నియోజకవర్గంలో మరియు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న గల్ఫ్ కార్మికులు వారి కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు కొమిరెడ్డి విజయ్, ఆజాద్, అడ్వకేట్ సురభి అశోక్, మహమ్మద్ రైసుద్దీన్, బత్తుల దీక్షిత్, మైనార్టీ నాయకులు ఖలీద్ భాయ్, బోయిని హన్మాండ్లు పెంట ప్రణయ్, పల్లికొండ ప్రవీణ్, జావిడి రాజిరెడ్డి, ఎల్లేశ్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**జగిత్యాల నవంబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి దేవాలయాలకు భక్తులు చేరుకొని ఉసిరిక వృక్షం కింద కార్తీక దీపాలు వెలిగించారు. దీపదానాలు చేశారు. హరిహరాదుల నామస్మరణతో ఆలయాలను మారు మోగాయి. సంప్రదాయబద్ధంగా ఆలయాలను అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. దీపాల వెలుగులతో ఆలయాలు కొత్త కాంతిని సంతరించుకున్నాయి.



# టిఎంఆర్‌పిఎస్ - టిఎంహెచ్‌డి బిఆర్‌ఎస్‌కి సంపూర్ణ మద్దతు

**ఇబ్రహీంపట్నం నవంబర్ 27 (ప్రజామంటలు)** మండలంలో పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం. టిఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, టిఎంహెచ్‌డి వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ, టిఎంహెచ్‌డి జాతీయ అధ్యక్షులు వేముల బలరామ్ మాదిగ, మాదిగ సంఘాల ఫ్రంట్ అధ్యక్షులు కొక్కెర భుమన్న మాదిగ. ఇబ్రహీంపట్నం మండల మాదిగ సంఘం అధ్యక్షులు బొమ్మెన గణేష్, చిట్యాల వినోద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బిజెపి దళిత వెతిరేక పార్టీ దేశంలో బిజెపి పాలిత ప్రాంతాలలో దళితుల పై దాడులు, అవమానాలు, వివక్షత, కొట్టి చంపడం జరుగుతుంది. మంద కృష్ణ మాదిగ బిజెపి దళిత వెతిరేక పార్టీ అని మాట్లడి, వర్గీకరణ ప్రధాన శత్రువు బిజెపి పార్టీ అని చెప్పి నేడు బిజెపి తోనే ఎస్‌సి వర్గీకరణ సాధ్యం అని బిజెపి పార్టీకి 30 ఎండ్ల ఉద్యమాన్ని మాదిగల ఓట్లను మూటకట్టి తాకట్టు పెట్టినాడు. బిజేపి, బిసి ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పితే ఒక ఓసిర, బిసి ముఖ్యమంత్రి కావాలని తిరుగుతుండు. ఒక ఎస్‌సి, బిసి, ముఖ్యమంత్రి కావాలని తిరుగుతుండు అని మంద కృష్ణ మాదిగ చెప్తుండు. మరి అదే బిజేపి , బిసి 50% రిజర్వేషన్లు ఎందు చేయలేదు. బిసిల, సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదు. బిసి వర్గాల అభివృద్ధి కి కావలసిన, సంక్షేమం పథకాల ఎందుకు అమలు చేయలేదు. కేవలం అదికార దాహంతో మోసపూరితమైన మాటలతో.. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసంచేయడానికే తప్ప మరేమీ కాదు. కోరుట్ల బిజెపి అభ్యర్థి అరవింద్ దళితుల రక్షణ చట్టం ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార చట్టంను లోట్టపిస్ చట్టంగా మాట్లడడం జరిగింది.



మరి అటువంటి వ్యక్తికి దళితులు ఏ విధంగా ఓట్లు వేయాలి. దళిత రక్షణ చట్టాన్ని,దళితులను అవమానపరిచిన వ్యక్తి ఎలా శాసనసభలోకి పంపుతాం. కాబట్టి బిజెపి పార్టీ అభ్యర్థి అయినటువంటి అరవిందు గారిని మన ఓటు ద్వారా చిత్తుచిత్తుగా ఓడించి దళితుల ఐక్యతను చూపాలని తెలుపుతున్నాం.

### మన సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యం.

కారు గుర్తుకే ఓటు వేద్దాం తెలంగాణ సస్యశ్యామలమైన పరిపాలనను సాధించుకుందాం. కెసిఆర్ మళ్ళీ రావాలి కారు గుర్తుకు ఓటు వేయాలి అని టిఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ మాట్లడినారు. కోరుట్ల నియోజకవర్గం లో కేసిఆర్ బలపరిచిన బిఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ని కారు గుర్తుకు ఓటు వేసి బారిమెజార్టితో గెలించాలి. మన తెలంగాణా మన అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేయాలి అని టిఎంహెచ్‌డి వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ మాట్లడినారు. 65, సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో ఏనాడు ఈ తెలంగాణ గడ్డ అభివృద్ధికి నోచుకోలేదు. అవమానలే తప్ప అభివృద్ధి కానరాలేదు. ఈ తెలంగాణ ప్రజానీకానికి. తెలంగాణ ప్రజలపై చిన్నచూపేతప్ప ప్రేమమానురాగలు లేకుండే. నేడు కేసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి అదికారదాహంతో మరల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి నుండి వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రంలో అభివృద్ధి మన కేసిఆర్ తోనే సాధ్యం. కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టితో కోరుట్ల నియోజకవర్గం లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కల్లకుంట్ల సంజయ్ ని గెలిపిద్దాం.

### ఎవరెన్ని మాటలు చెప్పినా నమ్మొద్దు. కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టితో సంజయ్ ని గెలిపిద్దాం.

మన సంక్షేమం కోసం మనం కారు గుర్తుకు కే ఓటు వేద్దాం అని మాదిగ సంఘాల ఫ్రంట్ అధ్యక్షులు కొక్కెర భుమన్న మాదిగ మాట్లడినారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వినర్ ఇటుక గోపి మాదిగ, టిఎంఆర్‌పిఎస్ వెంకటేష్ మాదిగ, టిఎంహెచ్‌డి రమేష్ మాదిగ, గడసంధ రాజేష్, గడసంధ పరమేష్, తిమ్మిని అరుణ్, కనుక జగన్, బంగారు ప్రవీణ్, కనుక అవినాష్, కనుక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్



**మల్లాపూర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి మల్లాపూర్ మండల కేంద్రంలోని ఫ్లాగ్ మర్చ్ నిర్వహించడం జరిగిందని డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు మెట్పల్లి ఇబ్రహీంపట్నంవరకు బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ అఖిల్ మహత్యం ఆదేశాల మేరకు పట్టణం మండలంలోని ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చలు అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయిదబలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సీఐ సీఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ నవీన్ కుమార్, బిఎస్ఎఫ్ ఫోర్సు, బిఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన బిజెపి ఐటీ సెల్ ఇంచార్జ్ మారంపెల్లి నాగరాజ్



**ఇబ్రహీంపట్నం నవంబర్ 27 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం బీజేపి పార్టీ ఐటి సెల్ మండల ఇంచార్జ్, జిల్లా కోర్ కమిటీ సభ్యుడు మారంపెల్లి నాగరాజ్ బీజేపి పార్టీ కి రాజీనామా చేసి డాక్టర్ రణవేణి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నాగరాజ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ అరవింద్ ప్రవర్తన నచ్చకపోవడంతో బీజేపి పార్టీనీ వీడుతున్నట్లు తెలిపారు. ఎంపీ అరవింద్ పార్టీని నమ్ముకుని పని చేసే వారిని విస్మరిస్తున్నాడని. బీఆర్ఎస్ పార్టీ లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత ఉంటుందన్నారు. డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపాడు.

# విశ్వబ్రాహ్మణుల మద్దతు వొడితల సతీష్ కుమార్ కే



**చిగురుమామిడి నవంబర్ 27 (ప్రజామంటలు):** విశ్వబ్రాహ్మణులను గుర్తించింది ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాత్రమేనని చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రామోజీ రజిత కృష్ణమాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విశ్వ బ్రాహ్మణులు అనాదిగా అణిచివేతకు గురయ్యారని అలాంటి వారిని ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పాటునందించింది బిఆర్ఎస్ ప్రభుత్వఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాత్రమేనని వారు అన్నారు. విశ్వబ్రాహ్మణులను గుర్తించి వారికి కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, హుస్నాబాద్ కోర్టు ఏజీపీగా, పలు నామినేటెడ్ పోస్టులలో రాజకీయ ప్రాధాన్యమిచ్చి విశ్వబ్రాహ్మణులను గుర్తించారని 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనల్లో ఎన్నడూ విశ్వబ్రాహ్మణులకు గుర్తింపు ఇవ్వలేదని కనుక విశ్వబ్రాహ్మణులను గుర్తించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను తిరిగి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఇందులో హుస్నాబాద్ కోర్ట్ ఏజీపీ కన్నోజు రామకృష్ణ, కోహెడ మాజీ ఎంపీపీ తిప్పరపు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కూరెళ్ల వెంకటయ్య, ఉలంపల్లి ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబెర్ విష్ణమాచారీ, గొల్లపల్లి అరుణ, వెంకటేష్ శ్రీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపారాధనకు అపూర్వ స్పందన

## (రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి నవంబర్ 27 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలోని వెలసిన పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) లో సోమవారం రాత్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పంచ సహస్రాధిక (ఆరు వేలకు పైగా) దీపాలంకరణ మరియు ఆరాధనకు అపూర్వ స్పందన లభించింది. కార్తీక పౌర్ణమి నాడు గతంలో అప్పటి దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ కశౌజ్జల శివరామ శర్మ కాల్పనిక అపురూప ప్రదర్శనను, శర్మ రూపశిల్పిగా, శ్రమించి ఏర్పాటు చేసిన మూడు వేల దీపాలంకరణకు కొనసాగింపుగా, ఈ ఏడూ ఆరు వేల పైచిలుకు దీపాలంకరణ గావించగా, దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు, సూప రింటెండెంట్ కిరణ్, బొజ్జా రమేశ శర్మల అకుంఠిత కార్యదీక్షా ఫలితంగా, అపురూపంగా ఆరు వేల దీపాలకు పైగా కోనేటిలో అలంకరించారు. పుష్కరిణి మెట్లపై ఏర్పాటు గావించిన దీప కాంతులతో నెలరాజు జన్మదిన సందర్భంగా, భూమికి ఆరోజునే అత్యంత సమీపంగా చంద్రుడు ఏతెంచిన నేపథ్యంలో, పౌర్ణమి చంద్రుని ఆహ్వానించిన శాస్త్రీయ, చారిత్రిక ఘట్టానికి, పౌరాణిక ఇతివృత్తాన్ని జోడించి, ఆ నేపథ్యంలోనే, తిరిగి అంతకంటే ఘనంగా ఈఏడు సోమవారం రాత్రి సాంప్రదాయాన్ని కొనసాగించి నయనానందకరంగా నిర్వహించారు. పుష్కరిణి మధ్య భాగాన గల భోగ మండపాన్ని తీర్చిదిద్ది, అలంకృత మండపంలో వేదికపై లక్ష్మీ దేవి, లక్ష్మీ సహిత ఉగ్ర, యోగ నరసింహ స్వాముల చిత్ర పటాలను ఉంచి, ఆలయాల అర్చకులు, వేద మూర్తులైన బొజ్జా రమేశ శర్మ, పాలేపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ, సంతోష్ శర్మ సాంప్రదాయ పద్దతిలో విధివిధానంగా లక్ష్మీదేవికి గావించిన విశేష పూజలు కన్నులకు విందు చేశాయి. భక్తజనం కోనేరు ఉత్తర ప్రవేశ ద్వారంనుండి, ఇరుకైన మార్గంగుండా క్రమపద్ధతిలో వెళ్ళి ప్రత్యేక పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ అపురూప ఘట్టాన్ని రాత్రి చాలాసేపటి వరకూ, భక్తులు ప్రహరీ బయట నుండి వీక్షించి, అలౌకిక ఆనందాన్ని పొంది, తరించారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కోనేరులో అవాంఛనీయాలు జరుగ కుండా భారీ బందోబస్తు ఏర్పాటు గావించారు. రాత్రి వరకూ స్థానిక గాయకులు కోనేరు భోగ మండప వేదికపై భక్తి సంగీతాన్ని రాత్రి వరకూ వినిపించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పంచ సహస్రాధిక దీపాలంకరణ, ఆరాధనోత్సవ విజయవంతానికి కారణభూతులైన దేవస్థానం సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, నూనెను అందించిన దాతలకు, దీపాలను వెలిగించుటలో సహకరించిన విద్యార్థులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, దేవస్థానం సిబ్బందికి, అర్చకులకు, ఆర్టీసీ, విద్యుత్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, పోలీసులు శాఖకు, ప్రత్యేకంగా కార్తీక పౌర్ణమి దీపారాధనలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ దేవస్థానం ఈఓ శ్రీనివాస్, పునరుద్దరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

### ఘనంగా గోదావరి హారతి:

కార్తీకమాసం సందర్భంగా గోదావరి హారతిలో బాగంగా కార్తీక పౌర్ణమి చివరి రోజు దేవస్థానం సిబ్బంది అర్చకులు స్థానిక మహిళలలచే శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో బ్రహ్మ పుష్కరిణిలో (కోనేరు) లో పంచసహస్ర దీపాలంకరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించుకుని గోదావరి నదివరకు వచ్చి విశేష పూజల అనంతరం గోదావరి నదిలా దీపాలు సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య, కమిటి సభ్యులు ఇనగంటి రమా వెంకటేశ్వరరావు , అక్కనపల్లి సురేందర్ వేముల నరేష్, గునిశెట్టి రవీందర్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య తిరుపతి అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది స్తానిక మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



**భీమదేవరపల్లి నవంబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం అనేక ప్రాజెక్టులు కట్టి రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించారని పేర్కొన్నారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకాష్ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంటింటా ప్రచారం ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని రియంబర్స్మెంట్క ఆరోగ్యశ్రీ రెండు లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, చెప్పుకుంటూ పోతే అనేకమైన పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వడం జరిగినది ప్రభుత్వం ఏర్పాటు చేసిన నోటిఫికేషన్లకు హైదరాబాదులో కోచింగ్ సెంటర్లలో చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వం లీకేజీలతో విద్యార్థులు ఇబ్బందులుపడ్డారు. ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం అంబేద్కర్ సంఘం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను చైతన్యపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుకు ఓటేసి 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య, ఉప్పుల కుమారస్వామి, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, సిద్ధమల్ల కొండయ్య,పిడిశెట్టి శ్రీనివాస్, ముహమ్మద్ పాషా, జోడుముందుల వెంకటస్వామి, సిద్ధమేల్ల కృష్ణ, పెద్ద మల్ల రాజమౌళి, చింతరాజు, కోతి రవి,సమ్మయ్య, గూటం బాబు, కాంగ్రెస్. నాయకులు కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com